**WANTED**

**జిల్లాల వారీగా ఉమ్మడి జిల్లా బ్యూరోలు/ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ / మండల రిపోర్టర్లు కావలెను.**

తెలంగాణ అస్తిత్వానికి మార్గదర్శిగా, ప్రజా గొంతుకగా మీ ముందుకు వస్తున్న "వారధి తెలుగు దినపత్రిక" లో పనిచేయుటకు ఉమ్మడి జిల్లాబ్యూరోలు/ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ /మండల రిపోర్టర్లు ను ఆహ్వానిస్తోంది. అనుభవం, తెలుగు భాషపై పట్టు ఉన్న వారు.. ఆసక్తి గల వారు సంప్రదించవచ్చు.

**సంప్రదించాల్సిన నెంబర్లు:**
**9492580091**

facbook.varadhinews.com

# విశ్వ వారధి

తెలుగు దిన పత్రిక

www.varadhinews.com

సంపుటి:1
సంచిక:39
శనివారం,
12.10.2024

## దసరా శుభాకాంక్షలు..

### పాఠకులకు, ప్రకటనకర్తలకు
### దసరా (విజయదశమి) శుభాకాంక్షలు.

పండుగ సందర్భంగా నేడు మా పత్రికకు సెలవు.
ఆదివారం పత్రిక వెలువడదు. పునర్దర్శనం సోమవారం.
– మేనేజ్‌మెంట్



WANTED

జిల్లాల వారీగా ఉమ్మడి జిల్లా బ్యూరోలు/ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ / మండల రిపోర్టర్లు కావలెను.

తెలంగాణ అస్తిత్వానికి మార్గదర్శిగా, ప్రజా గొంతుకగా మీ ముందుకు వస్తున్న "వారధి తెలుగు దినపత్రిక" లో పనిచేయుటకు ఉమ్మడి జిల్లాబ్యూరోలు/ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ /మండల రిపోర్టర్లు ను ఆహ్వానిస్తోంది. అనుభవం, తెలుగు భాషపై పట్టు ఉన్న వారు.. ఆసక్తి గల వారు సంప్రదించవచ్చు.

సంప్రదించాల్సిన నెంబర్లు:
9492580091

facbook.varadhinews.com

విశ్వ వారధి

తెలుగు దిన పత్రిక

www.varadhinews.com

సంపుటి:2
సంచిక:39
శనివారం,
12.10.2024

# పేదల కోసం సూపర్ స్కూల్స్

- కులమతాలకు అతీతంగా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు
- విద్యాశాఖను పూర్తిగా ప్రక్షాళన చేస్తాం
- ఒక్కో గురుకులానికి 150 ఎకరాలు, రూ.25 కోట్లు
- ఈ ప్రాజెక్టుకు రూ.5వేల కోట్లు కేటాయించాం
- తొలిదశలో 28 స్కూళ్ల నిర్మాణం
- భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా నిర్మిస్తాం
- కేసీఆర్ హయాంలో 5వేల పాఠశాలలు మూత
- కొందుర్గులో శంకుస్థాపన చేసిన సీఎం రేవంత్ రెడ్డి
- ఖమ్మం జిల్లాలో మంత్రులు భట్టి, పొంగులేటి, పెద్దపల్లి జిల్లాలో శ్రీధర్‌బాబు శంకుస్థాపనలు



**ఒక్కో పాఠశాలకు రూ.150 కోట్ల వ్యయం**

వందల కోట్లు ఖర్చు చేసి ప్రగతిభవన్, ఫామ్‌హౌజ్‌లు కట్టుకున్నారన్న ఆయన, పేద విద్యార్థులు చదివే ప్రభుత్వ స్కూళ్లను మాత్రం పట్టించుకోలేదని దుయ్యబట్టారు. రెసిడెన్సియల్ పాఠశాలల ఏర్పాటు ఆలోచన మాజీ ప్రధాని పీవీ నరసింహారావుదన్న రేవంత్, గురుకులాల్లో చదివిన చాలామంది ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు అయినట్టు గుర్తుచేశారు. పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను ఒక్కొక్కటి పరిష్కరిస్తున్నామని సీఎం తెలిపారు. అందుకే గురుకులాలకు సరైన భవనాలు, మౌలిక వసతులు కల్పించే ఉద్దేశంతో ఒక్కో పాఠశాలను 25 ఎకరాల్లో రూ.150 కోట్ల వ్యయంతో నిర్మించనున్నట్టు ముఖ్యమంత్రి వివరించారు. ఒక్కో రెసిడెన్షియల్ స్కూల్‌లో దాదాపు 2,500 మంది విద్యార్థినీ విద్యార్థులు చదువుకుంటారని తెలిపారు. నిరుపేదలను విద్యకు దూరం చేస్తే ఈ దేశ సంపదకే తీవ్ర నష్టం చేసిన వారమవుతామని అన్నారు.

**వారధి న్యూస్, షాద్ నగర్:**
పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించటమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. రంగారెడ్డి జిల్లా కొందుర్గులో యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ప్రజా ప్రతినిధులతో కలిసి సీఎం భూమిపూజ చేశారు. కులాలకు అతీతంగా అందరూ ఒకే చోటా చదువుకోవాలనే మహోన్నత ఆశయంతో ప్రభుత్వం సమీకృత గురుకులాలకు శ్రీకారం చుట్టినట్టు ముఖ్యమంత్రి వివరించారు. తండాలు, మారుమూల పల్లెలు, బస్తీల్లో నివసించే నిరుపేదలకు మంచి వైద్యం, నాణ్యమైన విద్యను అందించడం ద్వారా ఒక ఆరోగ్యవంతమైన తెలంగాణను నిర్మించాలన్నదే ప్రజా ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. నిరుపేదలను విద్యకు దూరం చేయకూడదన్న ఆలోచనతో చాలా మంది మేధావులు, సామాజిక తత్వవేత్తలతో చర్చించిన మీదట యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌కు శ్రీకారం చుట్టినట్టు తెలిపారు. 28చోట్ల ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవనాలకు శంకుస్థాపనలు చేసినట్టు వివరించారు. ఇదే సమయంలో గత ప్రభుత్వంపై విమర్శలు సంధించిన సీఎం బీఆర్ఎస్ సర్కార్ 5 వేల ప్రభుత్వ పాఠశాలలను మూసివేసిందన్నారు. 7 లక్షల కోట్లు అప్పు చేసిన కేసీఆర్ ప్రభుత్వ పాఠశాలలను బాగు చేయలేదన్నారు. ఈ కారణంగా గ్రామీణ ప్రాంత విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని చెప్పారు. కేసీఆర్ గురుకుల పాఠశాలలకు ఎక్కడా సరైన భవనాలు నిర్మించలేదని అన్నారు. పేద విద్యార్థులు చదువుకునే బడులు, హాస్టళ్లు, గురుకుల పాఠశాలలను పట్టించుకోలేదని, బీఆర్ఎస్‌కు మాత్రం 33 జిల్లాల్లో పార్టీ కార్యాలయాలు నిర్మించుకున్నారని ధ్వజమెత్తారు. బడుగు, బలహీన వర్గాలు ప్రశ్నిస్తారనే విద్యావ్యవస్థను నాటి సర్కార్ నిర్వీర్యం చేసిందని ఆరోపించారు.

**టీచర్లకు ప్రమోషన్లు ఇచ్చాం..**

రాష్ట్రంలో విద్యాశాఖను సంపూర్ణంగా ప్రక్షాళన చేస్తామని సీఎం తెలిపారు. విద్యాశాఖ బలోపేతం కోసమే కొత్త నియామకాలు చేపడుతున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే టీచర్లకు ప్రమోషన్లు, బదిలీల అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. 34వేల మంది టీచర్లకు బదిలీలు.. 21వేల మందికి ప్రమోషన్లు ఇచ్చి ప్రభుత్వం పట్ల విశ్వాసం కల్పించామని తెలిపారు. ఎవ్వరితోనైనా చెలగాటం ఆడొచ్చు.. కానీ టీచర్లతో చెలగాటం ఆడకూడదని.. వారు తలుచుకుంటే ప్రభుత్వాలే కూలిపోతాయన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో విద్య కోసం 10వేల కోట్లు కూడా ఖర్చు చేయలేదన్నారు.

**ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు అభ్యంతరం ఏంటి..?**

బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌పై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అంటే

2 లో

# చిక్కుల్లో మాజీ సీఎస్ సోమేశ్ కుమార్‌పై ఈడీ కేసు

- జీఎస్టీ కుంభకోణంలో ఏ5గా పేరు
- నకిలీ ఇన్వాయిస్‌తో అక్రమాలు
- రూ.1400 కోట్ల కుంభకోణం
- ఇప్పటికే సీఐడీ దర్యాప్తు.. త్వరలో అరెస్టులు



**వారధి, స్టేట్ బ్యూరో:**
తెలంగాణలో వెలుగు చూసిన ఐజీఎస్టీ స్కాంలో ఈడీ కేసు నమోదు చేసింది. ఈ కేసులో ఏ1గా వాణిజ్య పన్నుల అదనపు కమిషనర్ కాశీ విశ్వేశ్వరరావు, ఏ2గా ఉప కమిషనర్ శివరామ్ ప్రసాద్, ఏ3గా హైదరాబాద్ ఐఐటీ ప్రొఫెసర్ శోభన్ బాబు, ఏ4గా ప్లియంటో టెక్నాలజీస్, ఏ 5గా మాజీ సీఎస్ సోమేశ్ కుమార్ ను సీసీఎస్ పోలీసులు నమోదు చేశారు. ఇందులో అక్రమ నగదు చెలామణి జరిగినట్లుగా తేల్చడంతో ఈడీ కేసు పెట్టింది.

**రూ.1400 కోట్ల కుంభకోణం**

ఇంటిగ్రేటెడ్ జీఎస్టీ కి సంబంధించి రూ.1400 కోట్ల మేర ఐటీసీని క్లెయిమ్ చేసినట్లు, దీని వల్ల ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లినట్లు

2 లో

# గాల్లో ఉండగా ఎయిరిండియా ఫ్లైట్‌కు 'ఎమర్జెన్సీ'

- ఉత్కంఠ మధ్య సేఫ్ ల్యాండింగ్
- తప్పిన ఘోర ప్రమాదం
- 141 మంది ప్రయాణికులు సురక్షితం

2 లో



# వైద్యారోగ్య శాఖలో 371 పోస్టులు

- నోటిఫికేషన్ జారీ చేసిన మెడికల్ రిక్రూట్‌మెంట్ బోర్డు
- 272 నర్సింగ్ ఆఫీసర్లు.. 99 ఫార్మాసిస్ట్ పోస్టులు

**వారధి, స్టేట్ బ్యూరో:**
వైద్య ఆరోగ్య శాఖలో 371 పోస్టుల భర్తీకి మెడికల్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ నోటిఫికేషన్ విడుదల చేసింది. గత నెలలో విడుదల చేసిన ఫార్మాసిస్ట్,

2 లో

# మంత్రి కొండా సురేఖపై తప్పుడు ప్రచారం

- మంత్రి వర్గం నుంచి తొలగించం
- హైకమాండ్ ఎలాంటి వివరణ అడగలేదు
- తన వ్యాఖ్యలను అప్పుడే వెనక్కు తీసుకున్నారు
- పండుగ తర్వాత మంత్రివర్గ విస్తరణ, నామినేటెడ్ పోస్టులు
- త్వరలో భారీ చేరికలు
- నెలలోపు పూర్తిస్థాయి పీసీసీ కార్యవర్గం
- టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్



**వారధి, స్టేట్ బ్యూరో:**
మంత్రివర్గం నుంచి కొండా సురేఖను తప్పిస్తారని ప్రత్యర్థులు చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదని పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. మంత్రి సురేఖ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకున్నారని ఆరోజే ఆ ఇష్యూ ముగిసిందన్నారు. ఈ విషయంపై హైకమాండ్ కూడా ఎటువంటి వివరణ అడగలేదని వివరించారు. గాంధీ భవన్‌లో మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడిన మహేష్ కుమార్ గౌడ్ పలు అంశాలను ప్రస్తావించారు.
సురేఖ, సీతక్కలు బలమైన మహిళా నాయకులు అయినందువల్లే సోషల్ మీడియాలో టార్గెట్ చేస్తున్నారని పీసీసీ చీఫ్ ఆరోపించారు. సోషల్ మీడియాను బీఆర్ఎస్ దుర్వినియోగం చేస్తోందని ధ్వజమెత్తారు. విపక్షంలో ఉన్నప్పుడు

2 లో




# ఖజానాకు మద్యం కిక్కు

- దసరాకు భారీగా లిక్కర్ అమ్మకాలు
- 9 రోజుల్లో రూ.713.25 కోట్ల ఆదాయం
- పండుగ పూర్తయ్యే లోపు 1000 కోట్లు దాటే చాన్స్
- కొరత లేకుండా ఎక్సైజ్ శాఖ చర్యలు

**వారధి, స్టేట్ బ్యూరో:**
తాగుదాం.. తాగి ఊగుదాం.. ఎంజాయ్ చేద్దాం.. అనే రీతిలో ఉన్నట్లుంది మందుబాబుల హవా. అయితే ఇలా ఎందుకు చెప్పాల్సి

2 లో

# ఉడుత ఊపులకు బెదరం

- పనిగట్టుకుని ప్రభుత్వంపై విమర్శలా..?
- బీఆర్ఎస్ బెదిరింపులకు భయపడేవారు ఎవరూ లేరు
- ఇంటిగ్రేటెడ్ స్కూళ్లతో ప్రజల్లో మత సామరస్యం
- అన్ని వర్గాలకు నాణ్యమైన విద్యే లక్ష్యం
- ప్రభుత్వాన్ని అవమానించటమే పనిగా పెట్టుకుంటే ఊరుకోం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హెచ్చరిక

2 లో



# పేదల జోలికి వెళ్లొద్దు

- హైడ్రాపై తొందరపాటు వద్దు
- మూసీ ఇళ్ల కూల్చివేత దుస్సాహసమే
- సీఎం అక్కడ పర్యటించి వారిని ఒప్పించాలి
- బీఆర్ఎస్‌తో పొత్తు ప్రస్తక్తే లేదు
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు

2 లో

# తెలంగాణపై ఎందుకంత వివక్ష?

- నిధులు తీసుకురావడంలో బీజేపీ నేతలు విఫలం
- రాష్ట్రానికి దక్కింది గుండు సున్నా
- గోదావరి పుష్కరాలకు ఆంధ్రాకు రూ.100 కోట్లు ఇచ్చి, తెలంగాణకు ఏమిచ్చారు?
- లోక్‌సభలో బీఆర్ఎస్ ఉంటే తెలంగాణకు అన్యాయం జరిగేది కాదు
- నిధుల కేటాయింపులో వివక్ష తగదు
- కేంద్ర ప్రభుత్వంపై హరీశ్ రావు ఆగ్రహం



**వారధి, స్టేట్ బ్యూరో:**
కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు మరోసారి మొండిచేయి చూపించిందని మండిపడ్డారు మాజీ మంత్రి హరీష్ రావు. గోదావరి పుష్కరాల కోసం ఆంధ్రప్రదేశ్‌కు రూ.100 కోట్లు ఇచ్చి, తెలంగాణకు గుండు సున్నా మిగిల్చిందని ఫైరయ్యారు. తెలంగాణ నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా,

2 లో




# గాల్లో ఉండగా ఎయిరిండియా ఫ్లైట్‌కు 'ఎమర్జెన్సీ'

- ఉత్కంఠ మధ్య సేఫ్ ల్యాండింగ్
- తప్పిన ఘోర ప్రమాదం
- 141 మంది ప్రయాణికులు సురక్షితం

**వారధి న్యూస్, తిరుచ్చి:**
ఎయిరిండియా విమానం గాల్లో ఉండగా పైలట్లు ఎమర్జెన్సీ ప్రకటించడం ఒక్కసారిగా తీవ్రఉత్కంఠకు గురిచేసింది. హైడ్రాలిక్ వ్యవస్థ పనిచేయడం లేదని గుర్తించిన పైలట్లు, వెంటనే తమిళనాడులోని తిరుచ్చి విమానాశ్రయాన్ని అప్రమత్తం చేశారు. తిరుచ్చి నుంచి శుక్రవారం బయల్దేరిన కొద్ది సమయానికే ఈ ఘటన జరిగింది. దీంతో తిరుచ్చి ఎయిర్‌పోర్టులో ల్యాండింగ్ కోసం అధికారులు ఏర్పాట్లు చేయడం వల్ల, ఉత్కంఠ పరిస్థితుల మధ్య సురక్షితంగా ల్యాండింగ్ చేశారు. ప్రయాణికులంతా సేఫ్‌గా ఉండటం వల్ల అంతా ఒక్క సారిగా ఊపిరి పీల్చుకున్నారు.

**అసలేం జరిగిందంటే?**
ఎయిరిండియా విమానం AXB 613 తిరుచ్చి నుంచి షార్జాకు శుక్రవారం సాయంత్రం బయలుదేరింది. ఆ సమయంలో విమానంలో 141 మంది ప్రయాణికులు ఉన్నారు. టేకాఫ్ అయిన కొద్ది సేపటికే హైడ్రాలిక్ వ్యవస్థ విఫలమైనట్లు పైలట్లు గుర్తించారు. ఈ విషయాన్ని ఏటీసీకి తెలియజేయడం వల్ల అప్రమత్తమయ్యారు అధికారులు. అత్యవసర ల్యాండింగ్‌కు అనుమతిచ్చారు. అయితే అత్యవసర పరిస్థితుల్లో విమానం సురక్షిత ల్యాండింగ్ కావాలంటే అందులో ఉన్న ఇంధనం నిర్దేశిత స్థాయి వరకు తగ్గాల్సి ఉంటుంది. అప్పుడే విమానం ల్యాండింగ్ చేసే వీలు ఉంటుంది. ఈ నేపథ్యంలో సురక్షిత ల్యాండింగ్ కోసం ప్రయత్నించారు పైలట్లు. దాదాపు రెండు గంటల పాటు విమానాన్ని గాల్లోనే చక్కర్లు కొట్టించారు. దీంతో ప్రయాణికుల భద్రతపై తీవ్ర ఆందోళన నెలకొంది. ఇదే సమయంలో ఏదైనా ప్రతికూల పరిస్థితి ఏర్పడితే ప్రమాద తీవ్రతను తగ్గించేందుకు ముందస్తు ఏర్పాట్లును సైతం చేశారు. 20 అంబులెన్సులు, 20 అగ్నిమాపక యంత్రాలతో పాటు పారామెడికల్ సిబ్బందిని ఎయిర్‌పోర్టులో సిద్ధంగా ఉంచారు. అయితే, ఎట్టకేలకు ఎయిరిండియా విమానం సురక్షితంగా ల్యాండ్ కావడం వల్ల ప్రయాణికులు, అధికారులు, ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు. కొన్ని గంటల పాటు గాల్లో చక్కర్లుకొట్టిన తర్వాత సురక్షితంగా ల్యాండ్ కావడంపై తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ హర్షం వ్యక్తం చేశారు. సేఫ్‌గా ల్యాండ్ అయిన వార్త విని ఎంతో సంతోషించానన్నారు. విమానం గాల్లో ఉండగా పైలట్లు ఎమర్జెన్సీ ప్రకటించినట్లు వార్తలు విన్న వెంటనే ఫోన్ ద్వారా అధికారులతో మాట్లాడి వారితో సమన్వయం చేసినట్లు వెల్లడించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ప్రయాణికుల భద్రతే లక్ష్యంగా అగ్నిమాపక యంత్రాలు, అంబులెన్స్‌లు, వైద్య సహాయంతో సహా అవసరమైన అన్ని భద్రతా చర్యలను పాటించాలని సూచించినట్లు తెలిపారు. ఈ విమానంలో ప్రయాణిస్తున్నవారందరినీ సురక్షితంగా చేర్చేందుకు తగిన సహాయం అందించాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించినట్లు పేర్కొన్నారు. విమానాన్ని సురక్షితంగా ల్యాండ్ చేసినందుకు పైలెట్, సిబ్బందికి అభినందనలు తెలిపారు.





# పేదల కోసం సూపర్ స్కూల్స్

**తరువాయిభాగం**
తనకు గౌరమని.. ఆయన ఏ రాజకీయ పార్టీలో ఉన్నా తమకు అభ్యంతరం లేదని అన్నారు. ఏ రాజకీయ పార్టీలో ఉండాలనేది ఆయన ఇష్టమని.. అయితే ఈరోజు గొప్పగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తుంటే ఆయన ఎందుకు అభ్యంతరం చెబుతున్నారని ప్రశ్నించారు. బీఆర్ఎస్‌లో చేరగానే ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కూడా వాళ్ల మాదిరిగా మారారా? అని అడిగారు. ఏ దొరలు పేదలకు విద్య, వైద్యం దూరం చేశారో... ఆ దొరల పక్కన చేరి బలహీన వర్గాలకు మంచి చేస్తే ఎందుకు విమర్శిస్తున్నారని ప్రశ్నించారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేదలకు చదవు అందకూడదని భావిస్తున్నారా? అని ప్రశ్నించారు.

# చిక్కుల్లో మాజీ సీఎస్ సోమేశ్ కుమార్‌పై ఈడీ కేసు



**తరువాయిభాగం**
సీసీఎస్ పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. బోగస్ ఇన్వాయిస్‌లను సృష్టించి, పెద్ద ఎత్తున ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ ను క్లెయిమ్ చేసినట్లు వాణిజ్య పన్నుల శాఖ గత ఏడాది చివర్లో నిర్వహించిన ఆడిట్ లో గుర్తించింది. ఈ కేసులో వస్తువులు సరఫరా చేయకపోయినా బోగస్ ఇన్వాయిస్ లను సృష్టించారని అధికారులు గుర్తించారు. ఇది వందల కోట్ల వ్యవహారం కాదని, మొత్తం స్కామ్ రూ.వేల కోట్లలో ఉంటుందని ప్రభుత్వం ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చి సమగ్ర దర్యాప్తు కోసం సీఐడీకి అప్పగించింది.

**కీలకంగా సోమేశ్ కుమార్**
సోమేశ్‌కుమార్ ఆదేశాలతోనే తాము సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేసేందుకు అంగీకరించామని నిందితులుగా ఉన్న కాశీవిశ్వేశ్వరరావు, శివరామప్రసాద్ అంగీకరించినట్లు సీసీఎస్ పోలీసులు గతంలో తెలిపారు. ఈ ఇద్దరు అధికారులతో పాటు సోమేశ్‌కుమార్ 'స్పెషల్ ఇనిషియేటివ్స్' పేరిట ఒక వాట్సాప్ గ్రూపును ఏర్పాటు చేసుకుని సమాచారాన్ని ఒకరికొకరు చేరవేసుకునేవారని సీసీఎస్ పోలీసులు దర్యాప్తులో తేల్చారు. సోమేష్ సహకారంతో 75 సంస్థలకు సంబంధించిన ఐటీ రిటర్నుల సమాచారం తెలియకుండా చేసేందుకు సాఫ్ట్ వేర్ ను మార్చారు. తద్వారా ఐటీసీ క్లెయిమ్‌లకు వీలు కల్పించి రూ.1400 కోట్ల వరకు ఐటీసీ సొమ్మును అడ్డదారుల్లో క్లెయిమ్ చేసుకునేందుకు అవకాశం కల్పించారు.

**ఈడీ కేసుతో సోమేష్‌కు మరిన్ని చిక్కులు**
ఒక్క తెలంగాణ బేవరెజెస్ కార్పొరేషన్‌కు సంబంధించినదే రూ.1000 కోట్ల వరకు ఐటీసీని క్లెయిమ్ చేసినట్లు గుర్తించారు. మరో 11 సంస్థలకు సంబంధించి రూ.400 కోట్ల ఐటీసీ సొమ్మును క్లెయిమ్ చేసినట్లు తేలినట్లుగా తెలుస్తోంది. కుంభకోణం మొత్తం సోమేశ్‌కుమార్ కనుసన్నల్లోనే నడిచినట్లు దర్యాప్తు సంస్థలు భావిస్తున్నాయి. సోమేశ్ కుమార్ తో పాటు మరో ముగ్గురు అధికారులకు సీఐడీ అధికారులు ఇప్పటికే నోటీసులు ఇచ్చారు. ఇప్పుడు ఈడీ కూడా కేసు నమోదు చేసింది.

# తెలంగాణపై ఎందుకంత వివక్ష?



**తరువాయిభాగం**
రాష్ట్రానికి ఒక్క రూపాయి కూడా సాధించలేకపోయారని చురకలంటించారు.
బీజేపీ ఫెయిల్...
"తెలంగాణకు హక్కుగా రావాల్సిన నిధుల కోసం పోరాటం చేయడంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు పూర్తిగా విఫలమయ్యాయి. లోక్‌సభలో బీఆర్ఎస్ ఉండి ఉంటే, తెలంగాణకు అన్యాయం జరిగేది కాదు. కేంద్ర బడ్జెట్ లోనూ తెలంగాణకు సున్నా కేటాయింపులు చేసి, ఆంధ్రప్రదేశ్‌కు అడిషనల్ గ్రాంట్ కింద రూ.15,000 కోట్లు ఇచ్చారు.

**మొదట్నుంచి ఇంతే..**
ఏపీకి ఇచ్చారని మా బాధ కాదు, తెలంగాణకు అన్యాయం జరుగుతోందనేదే మా ఆవేదన. నిధుల కేటాయింపులో కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు మొదటి నుండి మొండి చెయ్యే చూపిస్తోంది. తెలంగాణ రాష్ట్రం పట్ల ఇంత వివక్ష ఎందుకు? ఇతర రాష్ట్రాలతో సమానంగా చూడాలని, హక్కుగా రావాల్సిన నిధులను కచ్చితంగా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం'' అని అన్నారు హరీష్ రావు.



# వైద్యారోగ్య శాఖలో 371 పోస్టులు

**తరువాయిభాగం**
నర్సింగ్ ఆఫీసర్ పోస్టుల భర్తీ నోటిఫికేషన్‌కు అనుబంధంగా ఈ నోటిఫికేషన్ విడుదల చేసినట్టు పేర్కొంది. గత నెలలో 2050 నర్సింగ్ పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చిన బోర్డ్, తాజాగా మరో 272 పోస్టులను జతచేసింది. దీనితో మొత్తం భర్తీ చేయనున్న నర్సింగ్ ఆఫీసర్ పోస్టులు 2322 కు చేరాయి.మరోవైపు 633 ఫార్మాసిస్ట్ పోస్టులకు అదనంగా మరో 99 పోస్టులు భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చింది. దీనితో మొత్తం పోస్టుల సంఖ్య 732కి చేరింది. ఈ నెల 14లోపు నర్సింగ్ ఆఫీసర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపిన బోర్డ్, నవంబర్ 17 న కంప్యూటర్ విధానంలో పరీక్ష నిర్వహించనున్నట్టు స్పష్టం చేసింది. ఇక ఫార్మాసిస్ట్ పోస్టులకు సంబంధించి ఈ నెల 21 వరకు దరఖాస్తులు స్వీకరించి నవంబర్ 30 న పరీక్ష నిర్వహిస్తామని ప్రకటించింది.

# పేదల జోలికి వెళ్లొద్దు

- హైడ్రాపై తొందరపాటు వద్దు
- మూసీ ఇళ్ల కూల్చివేత దుస్సాహసమే
- సీఎం అక్కడ పర్యటించి వారిని ఒప్పించాలి
- బీఆర్ఎస్‌తో పొత్తు ప్రస్తక్తే లేదు
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు



**వారధి, స్టేట్ బ్యూరో:**
మూసీ పరివాహక ప్రాంతాల్లో ఎవరూ ధనవంతులు లేరని పేద ప్రజల ఇళ్లను కూల్చే ముందు వాళ్లతో చర్చించి ఒప్పించిన తర్వాతే ముందుకు వెళ్లాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. డ్రైనేజీ వ్యవస్థ అంతా మూసీలోనే కలుస్తోందని దానికి ప్రత్యామ్నాయం లేకుండా మూసీ సుందరీకరణ ఎలా సాధ్యమవుతుందని ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర, జాతీయ రాజకీయాలపై ఆయన మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. మూసీ సుందరీకరణ కోసం రూ.లక్షా యాభై వేల కోట్ల ఖర్చు అవుతుందన్న ప్రభుత్వం ఆ నిధులను ఎక్కడి నుంచి సమీకరిస్తుందో చెప్పాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ హయాంలోనే మూసీ పరివాహక ప్రాంతాల్లో నిర్మాణాలు వెలిశాయని 40ఏళ్లుగా అక్కడ నివాసం ఉంటున్న వాళ్లకు ప్రభుత్వమే అన్ని వసతులు కల్పించాలని కిషన్ రెడ్డి అన్నారు.

**బీఆర్ఎస్‌తో పొత్తు ఉండదు**
మరోవైపు కూల్చివేతల విషయంలో హైడ్రా తొందరపాటు నిర్ణయాలు తీసుకోవడం తగదన్నారు. సామాన్యుల ఇళ్లను కూల్చివేస్తే బ్యాంకు రుణాలు ఎవరు చెల్లిస్తారని కిషన్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో రాబోయే రోజుల్లో బీఆర్ఎస్‌తో బీజేపీ పొత్తు వార్తలను ఆయన ఖండించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రెండు పార్టీల మధ్య పొత్తు ఉండదని కిషన్ రెడ్డి పునరుద్ఘాటించారు.

**370 విషయంలో పునరాలోచన లేదు**
జాతీయ అంశాలపై కూడా కిషన్ రెడ్డి స్పందించారు. జమ్మూ కశ్మీర్‌లో ఆర్టికల్ 370 విషయంలో పునరాలోచన అనేదే లేదని వెల్లడించారు. ఆర్టికల్ 370 రద్దు తర్వాతే కశ్మీర్‌లో మత కలహాలు, ఉగ్రవాదం తగ్గాయని కిషన్ రెడ్డి తెలిపారు. గత పదేళ్ల భాజపా పాలనలో మన దేశం అంతర్జాతీయంగా బలపడుతూ వస్తోందని పేర్కొన్నారు. హర్యానాలో ఈవీఎంల టాంపరింగ్ జరిగిందని కాంగ్రెస్ ఆరోపిస్తోందన్న ఆరోపణలను ఆయన కొట్టిపారేశారు. కాంగ్రెస్ మాటలపై ఈసీ కూడా స్పందించి ఆ పార్టీని మందలించిందని కిషన్ రెడ్డి తెలిపారు. జమ్మూ రీజియన్‌లో కాంగ్రెస్‌కు ఒకే ఒక్క సీటు దక్కిందని, కశ్మీర్ లోయలో బీజేపీకి అధిక ఓటింగ్ శాతం నమోదైనా మెజారిటీ సీట్లు రాలేదని ఆయన తెలిపారు. జమ్మూ కశ్మీర్‌లో 29 సీట్లలో బీజేపీ గెలుపొందిందని, స్వాతంత్రం వచ్చిన తర్వాత ఎప్పుడు ఇన్ని సీట్లు దక్కలేదని కిషన్ రెడ్డి గుర్తుచేశారు.






# ఖజానాకు మద్యం కిక్కు

**తరువాయిభాగం**
వచ్చిందంటే జోరందుకున్న మద్యం విక్రయాలు చూస్తే.. ఈ మాట చెప్పక మానరు. ఏపీలో ఎక్సైజ్ శాఖకు కొత్త మద్యం విధానంతో కోట్ల ఆదాయం వస్తుంటే.. తెలంగాణలో కూడా ఎక్సైజ్ శాఖకు ఆదాయమే ఆదాయం వస్తోంది. కేవలం 9 రోజుల్లో తెలంగాణ ఎక్సైజ్ శాఖకు వచ్చిన ఆదాయం చూస్తే మందుబాబులకు జేజేలు పలకాల్సిందే. అసలే దసరా నగరాలు ఖాళీ బాట పట్టాయి. గ్రామాలు సందడిగా మారాయి. ఎక్కడ చూసినా బంధువుల అనురాగాలు, ఆప్యాయతలు మనకు కనిపిస్తున్నాయి. అలాగే ఇక స్నేహితుల గురించి చెప్పనక్కర్లేదు. ఇలాంటి పండుగ వాతావరణంలో ఎంజాయ్ ఉండాల్సిందే. ఆ ఎంజాయ్ మెంట్ లో కొందరు మద్యం వరకు కూడా వెళ్తారు. అలాగే అసలే సందడి సందడిగా ఉన్న వాతావరణంలో మందుబాబులకు చుక్క పడాల్సిందే. లేకుంటే చల్లని బీరైనా జర నోట్లో పడాల్సిందే. అందుకే కాబోలు దసరా పర్వదినం కంటే ముందే మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. అది కూడా క్యూలైన్లు బార్ షాపుల వద్ద ఉంటున్నాయంటే.. మనం చెప్పవచ్చు.. మద్యం విక్రయాలు ఏ మేరకు సాగుతున్నాయో.

**9 రోజుల్లో 713.25 కోట్ల ఆదాయం..**
తెలంగాణ ఎక్సైజ్ శాఖ గల్లా పెట్టె గలగలా అంటోంది. కేవలం 9 రోజుల వ్యవధిలో రాష్ట్ర వ్యాప్తంగా రూ.713.25 కోట్ల మద్యం అమ్మకాలు జరిగాయంటే.. ఇక దసరా పండుగ సమయంలో ఇంతకంటే ఆదాయం రెట్టింపయ్యే అవకాశాలు ఉన్నాయని ఎక్సైజ్ అధికారులు తెలుపుతున్నారు. ఇప్పటికే బ్రాండ్ మద్యం సీసాలు, బీర్లు కొరత లేకుండా ఎక్సైజ్ శాఖ అన్ని చర్యలు తీసుకుంది. బ్రాండ్ మద్యం సీసా లేదంటే.. ఇక మందుబాబుల కామెంట్స్ మామూలుగా ఉండవు. గతంలో ఏకంగా పలువురు మందుబాబులు బీర్లు బ్రాండెడ్ లేవంటూ ఎక్సైజ్ శాఖకు వినతులు అందజేశారు. అంతేకాకుండా.. తాగుబోతుల సంఘం తరపున ప్రభుత్వాన్ని డిమాండ్ కూడా చేశారు. ఇవన్నీ దృష్టిలో ఉంచుకున్న ఎక్సైజ్ శాఖ నిల్వలు పెంచింది. అయితే ఈ సారి దసరాకు ముందుగానే మద్యం కొనుగోళ్లు జోరందుకున్నాయని, ఇక పండుగ సమయంలో రెట్టింపు ఆదాయం వచ్చే అవకాశాలు ఉన్నట్లు అధికారులు తెలుపుతున్నారు.





## మంత్రి కొండా సురేఖపై
# తప్పుడు ప్రచారం

**తరువాయిభాగం**
తాము తమ పార్టీ గొంతు మాత్రమే వినిపించామని వివరించారు. కానీ బీఆర్ఎస్ మాత్రం ఫోటోలు మార్ఫింగ్ చేసి కొండా సురేఖపై సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. ఇలా పోస్ట్ చేసిన వారిపై కేసులు నమోదు చేస్తున్నామని పేర్కొన్నారు.

**నెలలోపు పీసీసీ కార్యవర్గం**
బీసీల విషయంలో పార్టీ సానుకూలంగానే ఉన్నారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న బీసీల పక్షాన మాట్లాడారని,□అప్పుడే పార్టీ లైన్ తప్పారని అనడానికి లేదన్నారు. ఎంఐఎంతో స్నేహం వేరు, శాంతిభద్రతల అంశం వేరని స్పష్టం చేశారు. ఫిరోజ్ ఖాన్ వ్యవహారంలో చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని సీఎంని కోరినట్లు తెలిపారు. తప్పు మా వాళ్లు చేసినా, వేరే వాళ్లు చేసినా చట్టప్రకారమే చర్యలు ఉంటాయని వివరించారు. దసరా లోపు మంత్రివర్గ విస్తరణ, నామినేటెడ్ పోస్టులు ప్రకటిద్దామని అనుకున్నామని, అయితే హర్యానా, జమ్మూ కశ్మీర్ ఎన్నికల వల్ల సాధ్యం కాలేదన్నారు. త్వరలోనే వాటిని పూర్తిచేస్తామన్నారు. నెల లోపు పీసీసీ కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకోబోతున్నట్లు వెల్లడించారు.

**బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటే..**
బీజేపీ, బీఆర్ఎస్ రెండు ఒకటేనని చెప్పడానికి లిక్కర్ కేసులో కవితకు బెయిల్ రావడమేనని మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. అదే కేసులో అరెస్ట్ అయిన మనీష్ సిసోడియాకు బెయిల్ ఎందుకు రాలేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్, బీజేపీ మధ్య లోపాయికారి ఒప్పందం ఉండడంతోనే ఇరువురు కలిసి తమ పార్టీని ఎదుర్కోవడమే లక్ష్యంగా పని చేస్తున్నారని ఆరోపించారు.

**త్వరలో మరిన్ని చేరికలు**
కాంగ్రెస్‌పై ప్రేమతోనే పలువురు బీఆర్ఎస్ నేతలు తమ పార్టీలోకి వస్తున్నారని పీసీసీ అధ్యక్షుడు తెలిపారు. త్వరలో మరికొన్ని చేరికలు ఉంటాయని ప్రకటించారు. కొన్నిచోట్ల కొంత ఇబ్బంది ఎదురవుతోందని అందుకే ఇప్పటివరకు చేరికలకు బ్రేక్ వేశామన్నారు. భావితరాల భవిష్యత్ కోసమే హైడ్రా, మూసీ అభివృద్ధి అని పీసీసీ చీఫ్ పేర్కొన్నారు. మూసీ అభివృద్ధికి లక్షా యాభై వేల కోట్లు ఖర్చవుతాయని తామెక్కడా చెప్పలేదన్నారు.



# ఉడుత ఊపులకు బెదరం

- పనిగట్టుకుని ప్రభుత్వంపై విమర్శలా..?
- బీఆర్ఎస్ బెదిరింపులకు భయపడేవారు ఎవరూ లేరు
- ఇంటిగ్రేటెడ్ స్కూళ్లతో ప్రజల్లో మత సామరస్యం
- అన్ని వర్గాలకు నాణ్యమైన విద్యే లక్ష్యం
- ప్రభుత్వాన్ని అవమానించటమే పనిగా పెట్టుకుంటే ఊరుకోం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హెచ్చరిక

**వారధి న్యూస్, ఖమ్మం:**
రాష్ట్రంలోని పేద విద్యార్థులకు ఉచితంగా అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందిస్తామన్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. మధిర నియోజకవర్గం బోనకల్ మండలం లక్ష్మీపురం గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తాను స్కూల్‌కు వెళ్లే రోజుల్లో మోకాళ్ళ లోతు నీళ్లు, గుట్టల మీదుగా 7 కిలోమీటర్లు నడుచుకుంటూ వైరా దాకా వెళ్లి చదువుకునే వాడినని అన్నారు. తన బిడ్డ వాగు, రోడ్డు దాటుకుంటూ ఎలా బడికి పోతాడు, ఎలా తిరిగి వస్తాడు అని తన తల్లిదండ్రులు ఆందోళన చెందేవారని చెప్పారు.

**మీ కోసమే డిజైన్లు చేశాం..**
రాష్ట్రంలోని పిల్లల చదువుల కోసం తల్లిదండ్రులు ఇబ్బందులు పడవద్దు అని, ప్రతి తల్లి కోరికను మనసులో పెట్టుకొని ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలకు తాను, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూర్చొని డిజైన్లు చేశామని అన్నారు. మంత్రి మండలిలో చర్చించి డిజైన్లను ఖరారు చేశామని పేర్కొన్నారు.

**అభివృద్ధి చేస్తున్నా విమర్శలా ?**
కులమతాలకు అతీతంగా అందరినీ ఒక్కటి చేయటమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు భట్టి. ఇంటిగ్రేటెడ్ స్కూళ్లతో ప్రజల్లో మత సామరస్యం పెరుగుతుందని పేర్కొన్నారు. కొందరు ప్రభుత్వాన్ని అవమానించటమే పనిగా పెట్టుకున్నారని మండిపడ్డారు. ప్రపంచస్థాయి ప్రమాణాలతో విద్యార్థులకు భోదన అందిస్తామని, సకల సదుపాయాలతో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను నిర్మిస్తామని వివరించారు. ఈ స్కూళ్ల నిర్మాణం కోసం ఈ ఏడాదికి రూ.5వేల కోట్లు కేటాయించామని చెప్పారు. మొదటి దశలో 28 స్కూళ్లకి శంకుస్థాపన చేసినట్టు పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఉడత ఊపులకు ఎవరూ భయపడరని, అభివృద్ధి ఆగదని హెచ్చరించారు. ప్రస్తుతం ఉన్న గురుకులాలు కూడా కొనసాగుతాయని, అన్ని వర్గాలకు నాణ్యమైన విద్యను అందిస్తామని స్పష్టం చేశారు భట్టి.

వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com
GENERAL NEWS
జనరల్ న్యూస్




## బంగారు మైసమ్మ వారిని దర్శించుకున్న సిటీ పోలీస్ కమిషనర్ సివి ఆనంద్

- **తెలుగు రాష్ట్రాల ప్రజలకు దసరా శుభాకాంక్షలు**
- **సిటి పోలీస్ కమిషనర్ సివి ఆనంద్**

**వారధి న్యూస్, హైదరాబాద్:** దసరా దేవి నవ రాత్రి ఉత్సవాలలో భాగంగా సికింద్రాబాద్ మధురానగర్ లో శ్రీ బంగారు మైసమ్మ దేవాలయం అమ్మవారి దర్శించుకోని పూజలు నిర్వహించిన హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సివి ఆనంద్. అయన ఈ సందర్భంగా మాట్లాడుతూ దసరా పండుగ మన తెలుగింటి ఆడపడుచులకు అతి పెద్ద పండుగ భావిస్తారు. తొమ్మిది రోజులు నిష్టతో అమ్మవారిని పూజలు నిర్వహించి బంధుమిత్రులతో సరదాగా గడుపుకునే తెలుగు రాష్ట్రాల ప్రజల అతి పెద్ద పండుగ దసరా అని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఆలయ చైర్మన్ గుర్రం పవన్ కుమార్ గౌడ్ ఆహ్వాన మేరకు ఈ ఆలయా ల్లోని అమ్మవారిని దర్శించుకున్నానని వెల్ల డించారు . కోలాహాలంగా మన తెలంగాణ ఆడపడుచులు బతుకమ్మను ఆట, పాటల తో నృత్యాలు చేస్తూ సంతోషంగా జరుపు కునే ఈ పండుగ అందరికీ అడ్వాన్స్ హ్యాపీ దసరా అని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో బస్తీ నాయకులు , ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉద్యోగస్తుల డీఏలు, పెండింగ్ బిల్లుల మంజూరు ఎప్పుడూ?

- **ఆల్ మేవా రాష్ట్ర అధ్యక్షులు షేక్ ఫారుఖ్ హుస్సేన్**



**వారధి న్యూస్ మహబూబ్ నగర్,** జిల్లాలో ని ఉద్యోగ, ఉపాధ్యాయుల డీఏలు, పీఆర్సీ పెండింగ్ బిల్లులను ఎప్పుడూ మంజూరు చేస్తా రని ఆల్ మేవా రాష్ట్ర అధ్యక్షులు షేక్ ఫారుఖ్ హుస్సేన్ గురువారం ఓ ప్రకటనలో రాష్ట్ర ప్ర భుత్వాన్ని ప్రశ్నించారు రాష్ట్రంలోని ఉద్యోగుల ఆర్థిక సమస్యలు పరిష్కారం చేయకుండా మొదటితేదీనే జీతాలు ఇస్తామన్నంటూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని తెలిపారు. ఉద్యో గుల ఆర్థిక ప్రయోజనాలను తొక్కిపెట్టి మనది ఫ్రెండ్లీ ప్రభుత్వం అని చెప్పుకోవడం ఎంతవర కు సమంజసమని ప్రశ్నించారు. పదోన్నతులు. బదిలీలు పారదర్శకంగా చేసినప్పటికీ సగటు ఉద్యోగి, పెన్షనర్ చూసేది సమయానికి డీఏ మాత్రమేనని పేర్కొన్నారు. ఉద్యోగులకు తీపి కబురు జూన్ 2, దసరా, దీపావళి అని సీఎం రేవంత్ రెడ్డి మరియు డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క ఊకదంపుడు ఉపన్యాసాలు తప్పా సమస్యలను పరిష్కరించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వెంటనే ఉద్యోగస్తుల ఆర్థిక సమస్యలను పరిష్కరించా లని ఆయన విజ్ఞప్తి చేశారు.



## జయప్రకాష్ నారాయణ కు నివాళులు..

**వారధి న్యూస్ , జగిత్యాల ప్రతినిధి** భారత్ సురక్ష సమితి జగిత్యాల ఆధ్వర్యంలో జయప్ర కాష్‌నారాయణ జయంతిని పురస్కరించుకొని స్థానిక తహసిల్ చౌరస్తాలో ఆయన చిత్రపటా నికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. అనంతరం భారత్ సురక్ష సమితి సభ్యులు స్వీట్లు పంచారు.ఈ సందర్భంగా భారత్ సురక్ష సమితి సభ్యులు మాట్లాడుతూ ఎమర్జెన్సీ కి వెతిరేకంగా పోరాడిన జయప్రకాష్ నారాయణ మహా హానాయకులను ఏకం చేసి జనాత పార్టీ ని గెలిపించారని అన్నారు.ఇందిరా గాంధీ కి వ్యతిరేకంగా ఎమర్జెన్సీ సమయంలో జయప్రకాష్‌నారాయణ అధ్వర్యంలో పోరాటం చేశామని తెలిపారు. 75, 77 సంవత్సరం లో ఎమర్జెన్సీ కి వ్యతిరేకంగా పోరాటం చేశామని అందుకుగాను జయప్రకాష్ నారాయణ జయంతిని జరుపుకుంటున్నామని వారు తెలి పారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ.సి.ఎస్ రాజు, పుప్పాల సత్యనా రాయణ,జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కిన పెల్లి కాశీనాథం, జిల్లా కార్యదర్శి సింగం గంగాధర్, మాజీ కౌన్సిలర్ మల్లికార్జున్, వేముల పోచమ ల్లు,కొత్తకొండ బాలయ్య, తుణికి అంజన్న,గా దాసు భూమయ్య, నరేందుల శ్రీనివాస్,మాడి షెట్టి మల్లేశం, రాజేశ్వర్ రావు, లక్ష్మ రెడ్డి,వి. మురళి ,రామచంద్రం తదితరులు పాల్గొన్నారు

## జనగామ జిల్లా కేంద్రంలో ఘనంగా " జనగామ జిల్లా 9వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు"..

- **జనగామ ఉద్యమకారులపై కేసులను ఏంటనే ఎత్తివేయాలని డిమాండ్..**
- **జనగామ అభివృద్ధికోసం మరోపొరటం..**
- **జనగామ జిల్లా స్ఫూర్తి స్థూపం నిర్మాణం ,జనగామ ఉద్యమ చరిత్ర పుస్తకం కోసం ఏకగ్రీవ తీర్మానం..**



**వారధి న్యూస్, జనగామ :**జనగామ జిల్లా 9వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జనగామ జిల్లా JAC కన్వీనర్ మంగళంపల్లి రాజు అధ్య క్షతన ఉద్యమ స్ఫూర్తి స్థూపం వద్ద జాతీయ జెండా ఎగురవేసి ఘనంగా జిల్లా ఆవిర్భావ వేడుకలు ప్రారంభించారు. ఈ కార్యక్రమాని కి జిల్లా ఉద్యమకారులు, నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, కవులు కళాకారులు హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉద్యమకారులు మాట్లాడుతూ జిల్లా ఏర్పటు కోసం ఉద్యమకారులు ఎన్నో త్యాగాలు, ని ర్బంధాలు ఎదుర్కుంటూ ఉద్యమం చేశారని, జిల్లా ఏర్పడితే జనగామ అభివృద్ధి చెంది ఇక్కడి యువత భవిష్యత్తు బాగుపడుతుందని జిల్లా సాధిస్తే ఇక్కడి నాయకులు జనగామ అభివృద్ధిని పట్టించుకోలేదని, జనగామ అంటేనే పోరాటం,జనగామ అంటేనే ధిక్కారం అని ఇక్కడ మెడికల్ కాలేజి, నర్సింగ్ కాలేజి కూడా JAC పొరటంతోనే సాదించుకుంద ని తెలిపారు. రాబోవు కాలంలో జనగామ అభివృద్ధి కోసం జనగామ JAC ఆద్వర్యంలో పెద్ద పోరాటం చేస్తుందని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో JAC కన్వీనర్ మంగళంపల్లి రాజు, TRS నాయకులు ధర్మపురి శ్రీనివాస్, Cpm జిల్లా కార్యదర్శి కనకారెడ్డి, బూడిద గోపి, చరిత్ర పరిశోధకులు రెడ్డి రత్నాకర్ రెడ్డి, జరసం కవులు G. కృష్ణ, పెట్లోజు సోమేశ్వర చారి, కాంగ్రెస్ నాయకులు జక్కుల వేణుమా ధవ్, TDP నాయకులు బైరు బాబు, MRPS రాష్ట్ర నాయకులు రాగల్ల ఉపేందర్, MSP జిల్లా కార్యదర్శి కిషోర్, JAC నాయకులు తుంగ కౌశిక్, అబ్బాస్, మీసాల వెంకన్న, ఆసర్ల సుభాష్, ప్రభాకర్, యేతెందర్ స్వామి, బోట్ల సాయి, నోముల శ్రావణ్, జోగు ప్రకాష్, రంగు ప్రవీణ్, జయాల అరుణ్, సన్నీ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.


## ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లు పూర్తి



**వారధి న్యూస్,నాగర్ కర్నూల్ బ్యూరో:**శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా వంగూరు మండలం ముఖ్య మంత్రి స్వగ్రామం కొండారెడ్డిపల్లి లో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి వస్తున్న సంద ర్భంగా ఏర్పాట్లు పూర్తి చేసినట్టు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ..... ముఖ్యమంత్రి హోదాలో తొలిసారి గ్రామంలో పర్యటిస్తున్న సందర్భంగా అందుకు తగ్గట్లు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇక్కడ ఎలాంటి సమస్యలు తలె త్తకుండా పకడ్బందీ ఏర్పాటు చేయడం జరిగిందని కలె క్టర్ వివరించారు.ఈ నెల 12వ తేదీ శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొండారెడ్డిపల్లి గ్రామంలో వివిధ శాఖలకు చెందిన ప్రారంభోత్సవాలు శంకుస్థా పనలు చేసుకోవడం తోపాటు ముఖ్యమంత్రి స్వగ్రామ మైన కొండారెడ్డిపల్లి గ్రామ ప్రజలతో కలిసి దసరా ఉత్స వాల్లో పాల్గొంటారని కలెక్టర్ తెలిపారు. కొండారెడ్డిప ల్లి గ్రామంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి సంబంధించి ముఖ్యమంత్రి వచ్చే మార్గం నుంచి ప్రా రంభోత్సవం, శంకుస్థాపనల కు సంబంధించిన అన్ని రకాల ఏర్పాట్లు పూర్తయ్యాయని అధికారులందరూ ఒకరికి ఒ కరు సమన్వయంతో పనులు పూర్తి చేయడం ఎంతో అభినందనీయమని అదే స్ఫూర్తితో శనివారం జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ విషయంలో జిల్లా స్థాయి అధికారులు మొదలుకొని అధికారులందరికీ అప్పగించిన బాధ్య లను సమర్ధవంతంగా నిర్వహించాలని కార్యక్రమా న్ని ఎలాంటి ఇబ్బందులు లేకుండా విజయవంతం చేయాల్సిందిగా పేర్కొన్నారు. కొండారెడ్డిపల్లి లో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమం నేపథ్యం లో ముఖ్యమంత్రితో పాటు ప్రజాప్రతినిధులు ప్రజలు కూర్చున్నందుకు వీలుగా అవసరమైన కుర్చీలు, వర్షం కురిసినా ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా షామియా నాలు ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ వివరిం చారు. ఈ కార్యక్రమానికి సంబంధించి జిల్లా స్థాయిలో ఒక్కో అధికారికి గత కొద్దిరోజుల క్రితమే ఒక్కో బాధ్యత ను అప్పగించడం జరిగిందని తెలిపారు.

## ప్రజలు పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలి...

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**



**వారధి న్యూస్ , జగిత్యాల ప్రతినిధి** దసరా పండుగ ను జిల్లా ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా భద్రత పరమైన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని అన్నారు.చట్టాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని, చట్టానికి లోబడి నడుచుకోవాలని తెలిపారు.చట్టా నికి విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తించిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.దసరా పండుగను,దుర్గ నిమజ్జన ను శాంతియుతంగా, సామరస్యంగా జరుపుకోవాలని అందుకు ప్రజలు పూర్తిగా పోలీసు వారికి సహకారం అందించాలని కోరారు.ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో జమ్మి చెట్టు పూజా,నరకాసుర వధ జరేగే జంబిగద్దె ప్రాంతాన్ని పరిశిలించి భద్రత పరంగా చేయవల్సిన ఏర్పాట్ల గురించి అధికారులకి సూచనలు చేశారు.ఎస్పీ వెంట డీఎస్పీ రఘు చందర్,ఎస్.బి ఇన్స్పెక్టర్ అరిఫ్ అలీ ఖాన్, టౌన్ ఇన్స్పెక్టర్ వేణు గోపాల్, రూరల్ సి.ఐ కృష్ణ రెడ్డి,ఎస్.ఐ సదాకార్ ఉన్నారు.

## యువతకు, ఔత్సహిక ఫోటోగ్రాఫర్లకు ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిలిమ్ పోటీలకు ఆహ్వానం

- **జిల్లా ఎస్పీ శ్రీమతి డి జానకి, ఐపిఎస్**

**వారధి న్యూస్ మహబూబ్ నగర్,**శాంతి భద్రతల మరియు సమాజ రక్షణలో తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా పెట్టి, పోరాడి వీరమర ణం పొందిన అమర పోలీసుల జ్ఞాపకార్థం అక్టో బర్ 21 నాడు జరుగు పోలీస్ ఫ్లాగ్ డే సందర్భం గా పోలీస్ సంబంధిత అంశం మీద ఫోటోగ్రఫీ మరియు షార్ట్ ఫిలిం తీయడానికి జిల్లాలో ఆసక్తి గల యువత ఔత్సహిక ఫోటోగ్రాఫర్లు ముందుకు రావాలని జిల్లా ఎస్పీ శ్రీమతి డి జానకి ఐపీఎస్ తెలిపారు.

**ఇందులో భాగంగా**

**1. పోలీసుల త్యాగాలు 2. విధుల్లో కనబరుస్తున్న తెగువ.**
**3. మూఢనమ్మకాలు ఇతర సామాజిక రుగ్మతలు**
**4. అత్యవసర సమయంలో పోలీసుల స్పందన.**
**5. ప్రకృతి వైపరీత్యాల్లో పోలీసుల సేవ.**
**6. సైబర్ నేరాలు నివారణ**
**7. ఈవ్ టీజింగ్she టీమ్స్.**
**8. మత్తు పదార్థాలు వాడకం వల్ల అనర్థాలు.**

పైన కనపరచిన వాటిపై తీసిన (3) ఫోటోలు మరియు తక్కువ వీడియో (3 నిమిషాలు) గల షార్ట్ ఫిలిమ్స్ తీసి ఈ నెల 20102024 నాడు సాయంత్రం వరకు మీకు దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్లో కానీ డి ఎస్ పి మహబూబ్ నగర్ కార్యా లయంలో కానీ అందచేయాలన్నారు. ఇట్ షార్ట్ ఫిలిం మూడు నిమిషాలు మించకూడదని సిడి లో లేదా పెన్ డ్రైవ్ లో మీ యొక్క పూర్తి వివరాలు అందజేయాలని తెలిపారు



## ఫోటో గ్రాఫర్స్ ఆధ్వర్యంలో రోడ్డు కి ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కల తొలగింపు

**వారధి న్యూస్, గుండాలా /యాదాద్రి** : యాదాద్రి జిల్లా గుండాల మండలం లో ని మరిపడిగ లో జనగామ సూర్యాపేట రహదారి నుండి మరిపడిగ గ్రామం లోపలికి రెండు కిలోమీటర్లు ఉంది ఈ రెండు కిలోమీటర్లు ఉన్న రోడ్డు కి ఇరు వైపులా పిచ్చి మొక్కలు మొలిచి వాహనా దారులకు ఇబ్బంది గా మారింది ఈ పిచ్చి మొక్కలు తీసివేయడానికి గ్రామం లో ఉన్న ఫోటో గ్రాఫర్స్ ముందు కు వచ్చి వారి సొంత డబ్బులతో డోజర్ బండి పెట్టి రోడ్డు కి ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కల్ని తీపించేశారు. గ్రామస్తులు వీరు చేసిన మంచి పనికి పలువురు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుదుక దాస్, గుగ్గిళ్ల సురేష్, దుదుక దిలీప్, తోట సురేష్, సింగారం నరేష్ , కొండబోయిన రాజు, జటంగి ఎల్లేష్, పాల్గొన్నారు.



## విజయదశమి అంటేనే విజయం

- **జిల్లా ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిసిన కలెక్టర్ బాదావత్ సంతోష్**

**వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో:** దసరా (విజయ దశమి) పండగ అనగా విజయానికి ప్రతీకగా నిలుస్తుంది అని కలెక్టర్ అన్నారు. దేవీ శరన్నవరాత్రు లను పురస్కరించుకొని తొమ్మిది రోజుల పాటు దుర్గా మాతను వివిధ అలంకరణలో పూజలు చేసి ఉపవాస దీక్షలు చేస్తారని అనంతరం విజయదశమి (దసరా) రోజున అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తారని భక్తిభా వాలు విరసిల్లేలా ఈ పండగను జరుపుకోవడం ఎంతో శుభపరిణామమని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. జిల్లాలో ప్రజలందరూ దసరా పండగను ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాల ని, జిల్లా ప్రజలందరికీ విజయాలు కలగాలని కలెక్టర్ బాదావత్ సంతోష్. ఆకాంక్షించారు.

## ముడా చైర్మన్ గా లక్ష్మణ్ యాదవ్ నియామకం



**వారధి న్యూస్ మహబూబ్ నగర్,** మహబూబ్ నగర్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (ముడా) చైర్మన్ గా లక్ష్మణ్ యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు ఉత్త ర్వులు జారీ అయ్యాయి. విద్యార్థి దశ నుంచి కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తూ అంచలంచలుగా ఎదుగుతూ అత్యు న్నత స్థాయికి ఎదిగిన లక్ష్మణ్ యాదవ్ నియామకం పట్లఅన్ని వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మానవత్వం... మంచితనం... ప్రేమగా పలకరించే అరుదైన స్వభావం.. నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి పని చేసే మొక్కవోని ఆత్మవిశ్వాసం లక్ష్మణ్ యాదవ్ సొంతం. గడిచిన 10 ఏళ్లలోభారత రాష్ట్ర సమితి పా లనలోమహబూబ్నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నో కష్టాలను ఎదుర్కొంది.అక్రమ కేసులతో ఆనాటి పాలకులు హస్తం పార్టీ నేతలను ఉక్కిరిబిక్కి రి చేశారు. ఆనాడు ప్రతిపక్ష పాత్రలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తరపున ఏదైనా కార్యక్రమం చేయాలంటేఎక్కడ అక్రమ కేసులు పెట్టి వేధిస్తారు అన్న భయం ఉండేది. అలాంటి నిర్బంధ పరిస్థితుల్లో కూడాలక్ష్మణ్ యాదవ్ ఎంతో ధైర్యంగా కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలనుఅనేక విధాలుగా జరిపించిఆనాటి పాలకుల దురాగతాలను ప్రజల ముందు కళ్లకు కట్టినట్లుగా నిలబెట్టారు. అక్రమ కేసులను లెక్కచేయకుండా దీటుగా అధికార పార్టీకి జవాబు ఇచ్చిన ధీశాలి లక్ష్మణ్ యాదవ్. పార్టీని ఎన్ని కష్టాలు చుట్టుముట్టినా... ఆనాటి పాలకులు పార్టీ మారాలంటూ అనేక విధాలుగా ప్రలోభాలు...భయో త్పాతం కలిగించే విధంగా ఎన్ని చర్యలు తీసుకున్న లక్ష్మణ్ యాదవ్ ఎక్కడ అదరలేదు బెదరలేదు. తన ప్రయాణం మొత్తం కాంగ్రెస్ పార్టీలోనే సాగుతుంద ని... మీరు ఏదైనా చేసుకోవచ్చంటూహస్తం పార్టీలో తన నిబద్ధతను చాటారు.అలాంటి క్రమశిక్షణ కలిగిన కాంగ్రెస్ పార్టీ సైనికుడికిఇన్నేళ్ల తర్వాత ఒక మంచి స్థానం లభించిందంటూప్రతి ఒక్కరూ లక్ష్మణ్ యాదవ్ పై ప్రశంసలు కురిపిస్తున్నారు. లక్ష్మణ్ యాదవ్ వి ద్యార్థి దశ నుంచి కాంగ్రెస్ పార్టీలో చురుకైన పాత్ర పోషించారు. గతంలో ఎన్ ఎస్ యుఐ విభాగంలో రాష్ట్ర స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు పదవులు నిర్వ హించారు. పట్టణ కాంగ్రెస్ కార్యదర్శిగా పనిచేశారు. మూడుసార్లు మున్సిపల్ కౌన్సిలర్ గా వ్యవహరించా రు. మున్సిపల్ కౌన్సిలర్గా వ్యవహరించిన కాలంలో ప్రజా సమస్యల పరిష్కారమే ఏకైక ఎజెండాగాఆయన పోరాడారు.నమ్మి ఓటేసిన పేద జనం కోసం నిలబ డ్డారు. ఓట్ల రాజకీయాలు ఎన్నికల వరకే... గెలిచిన తర్వాత ప్రజలంతా సమానమని విశాల దృష్టితోఆ యన తన వార్డులో అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు దక్కేలా చేశారు. లక్ష్మణ్ యాదవ్ ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడిగా ఉన్నారు. లక్ష్మణ్ యాదవ్ ముడా చైర్మన్ గా నియామకం పట్ల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## ప్రమాదం కరంగా మూల మలుపు

**వారధి న్యూస్, కొడకండ్ల /జనగామ :** జనగామ జిల్లా లో కొడకండ్ల మండలం లో ని రామవరం చెరువు దగ్గర ప్రమాదం కరంగా మూల మలుపు ఉంది. ఈ ప్రమాదం కరమైన మూలమలుపు ఉండటం వలన ఇక్కడ నిత్యం యాక్సిడెంట్ లు జరుగుతున్నాయి, కొన్ని సార్లు ట్రాక్టర్లు బోల్తాపడ్డ సందర్భాలు ఉన్నాయి ఇక్కడ రామవరం చెరువు నిండితే నీళ్లు రోడ్డు మీదికి రావడం తో మోటార్ సైకిల్స్ కింద పడుతుంటాయి ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే ఇక్కడ ప్లై ఓవరను నిర్మాణం చేపట్టాలని ఇక్కడున్న ప్రజలు కోరుతున్నారు.కాబట్టి స్థానిక mla పాలకుర్తి శాసన సభ్యురాలు,యశశ్విని రెడ్డి,రాష్ట్ర ముఖ్య మంత్రి కి లేక రాసి ఇక్కడ ప్లై ఓవర్ ను నిర్మించాలని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు..



## మహిషాసుర మర్దిని గా వాసవి మాత భక్తులకు దర్శనం



**వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో:**నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వ రి ఆలయంలో కొనసాగుతున్న నవరాత్రి ఉత్సవాల లో భాగంగా శుక్రవారం వాసవి కన్యకా పరమేశ్వరి మహిషాసుర మర్దిని రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా విశేష పూజలు సామూహిక పూజ కుంకుమార్చన మహా నీరాజనం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ అధ్య క్షులు పలువురిని సన్మానించారు ఈ కార్యక్రమంలో వందలాది మంది భక్తులు పాల్గొన్నారు.

## ప్రజలందరికి దసరా శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ



**వారధి న్యూస్, మహబూబ్ నగర్:**దుష్ట శక్తుల పై విజయానికి సంకేతంగా జరుపుకునే ఈ పండుగను స్ఫూర్తిగా తీసుకొని ప్రజలందరు ఐక్యత, సమగ్రతల కోసం కృషి చేయాలని, ఈ సంవత్సర కాలంలో వారి వారి కుటుంబ సభ్యులతో నిండు ఆయురారోగ్యాలతో మరియు సుఖ సంతోషాలతో కాలం గడపాలి అని *జిల్లా పరిధిలో మత విధ్వంసాలకు తావు ఇవ్వకుం డా అందరు శాంతి భద్రతల పరిరక్షణకు సహక రించవలెనన్నారు మరొక్కసారి జిల్లా ప్రజలందరికీ మహబూబ్ నగర్ పోలీసు తరపున దసరా శుభాకాం క్షలు తెలిపారు




## బీదల బస్తి గ్రౌండ్ లో ఓపెన్ జిమ్ ప్రారంభించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

- ఈ ఓపెన్ జిమ్ వల్ల యువతకు ఎంతో ఉపయోగకరం
- సొంత నిధులతో ఓపెన్ జిమ్ ఏర్పాటు
- ప్రతి ఒక్కరికి వ్యాయామం తప్పనిసరి
- ప్రపంచానికే యోగాను పరిచయం చేసిన వ్యక్తి ప్రధాన మంత్రి మోడీ
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

**వారధి న్యూస్, హైదరాబాద్ :** సికింద్రాబాద్ సీతాఫల్ మండి డివిజన్ బీదల బస్తి గ్రౌండ్ లో సొంత నిధులతో ఏర్పాటుచేసిన ఓపెన్ జిమ్ ను ప్రారంభించిన కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి . ఆయన సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంతో ఫిజికల్ గా మంచి దృఢంగా కలిగి ఉండాలంటే ప్రతి ఒకరికి వ్యాయామం తప్పనిసరి అని తెలిపారు. ప్రస్తుత రోజుల్లో సాధారణంగా యువత జూమ్ కి వెళ్లాలంటే ప్రతి నెల రూ.2 వేలు ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. నిరుపేద, మధ్య తరగతి కుటుంబాల ప్రజలు ఈ అధిక భారం లేకుండా ఫ్రీగా వ్యాయామం చేసుకోవడానికి ఈ ఓపెన్ జిమ్ ప్రారంభించడం జరిగింది అనిఆయన తెలిపారు . ప్రపంచం కి యోగా ను పరిచయం చేసిన వ్యక్తి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రతి రోజు అందరూ యోగ చేయడం వలన సంపూర్ణ ఆరోగ్యం పొందగలుగుతున్నారని మంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు . సికింద్రాబాద్ పార్లమెంటు నియోజకవర్గంలో చాలా వరకు ఓపెన్ జిమ్ములు ఏర్పాటు చేశాము అని తెలిపారు . ప్రభుత్వ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ లను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని, సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని సూచించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి. కేంద్ర ప్రభుత్వం నిధుల ద్వారా అన్ని నియోజకవర్గాలలో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నానని కిషన్ రెడ్డి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు . నామాలు గుండులో శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన దుర్గ మాత ప్రత్యేక పూజ లో పాల్గొన్నారు . అనంతరం చిలకలగూడ కట్ట మైసమ్మ నలపోచమ్మ ఆలయంలో దుర్గా మాత కు పూజ నిర్వహించారు . ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బూర్గుల శ్యాంసుందర్ గౌడ్, కంటెస్టెడ్ ఎమ్మెల్యే జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, రాచమల్ల కృష్ణమూర్తి,కనకట్ల హరి, కందటి నాగేశ్వర్ రెడ్డి,వేణు యాదవ్,పోచయ్య, రవి ప్రసాద్ గౌడ్, భాస్కర్ గిరి, ప్రభు గుప్తా,మేకల కీర్తి హర్ష కిరణ్, శారదా మల్లేష్, వీరన్న, శ్యామ్, డివిజన్ అధ్యక్షులు అంబాల రాజేశ్వరరావు, హనుమంతు ముదిరాజ్, రాము వర్మ, కొల్లి నాగేశ్వరరావు,సేతు మహేష్, అనూష,మంజుల తదితరులు పాల్గొన్నారు.





# అచ్చంపేట నియోజకవర్గ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ

- యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాల శంకుస్థాపన కార్యక్రమంలో ఎంపీ మల్లురవి
- అచ్చంపేట ను అభివృద్ధిలో అగ్రభాగంలో నిలపడమే నా ధ్యేయం :ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**వారధి న్యూస్, నాగర్ కర్నూల్ బ్యూరో:** అభివృద్ధిలో వెనుకబడిన అచ్చంపేట నల్లమల ప్రాంతాన్ని విద్యాపారంగా అభివృద్ధి పరిచేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ కం పరిచి అచ్చంపేట నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల ను మంజూరు చేశారని నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లురవి అన్నారు. అచ్చంపేట నియోజకవర్గానికి మొదటి విడతగా మంజూరైన 30 కోట్ల నిధులతో నిర్మించ తలపెట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాల భవనానికి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ అచ్చంపేట నియోజకవర్గం సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారని అన్నారు కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ముందుంటుందని అన్నారు గత ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలను విజయవంతంగా ఐదు గ్యారంటీలను పగటిబందిగా అమలు చేస్తుంటే ప్రజల నుండి వస్తున్న ఆదరణ చూసి జీవించుకోలేక పది సంవత్సరాలపాటు తెలంగాణను ఆగమాగం చేసి అప్పులపాలు చేసిన బి.ఆర్.ఎస్ పార్టీ నేతలు కేటీఆర్, హరీష్ రావు కాంగ్రెస్ పార్టీపై అపనిందలు వేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో కనపరిచినవే కాకుండా కొత్త పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వాటిని అమలు చేస్తుంటే ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తూ ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారని ఆయన అన్నారు

అచ్చంపేట నియోజకవర్గానికి ప్రత్యేక ఉందని ఏ కార్యక్రమం చేపట్టిన విజయవంతమైన చరిత్ర అచ్చంపేట నియోజకవర్గానికి ఉందని అన్నారు గతంలో రేవంత్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉన్న 2021 లో అచ్చంపేటలో డాక్టర్ వంశీకృష్ణ చేపట్టిన రైతు దీక్షలో పాల్గొన్న రేవంత్ రెడ్డి ఆనాడే అచ్చంపేట నుండి హైదరాబాదుకు పాదయాత్ర చేశారని ఆ తర్వాతే పిసిసి అధ్యక్షునిగా నేడు సీఎంగా విజయవంతంగా పాలన సాగిస్తున్నారని ఆయన అన్నారు మొదటి నుంచి సీఎం రేవంత్ రెడ్డి ప్రజల మనిషిగా ప్రజల మధ్యన ఉండి వచ్చిన వ్యక్తి అని ప్రజల కష్టాలను దగ్గరకెళ్ళి చూసిన వ్యక్తిగా అనుభవం ఉన్న నేటి సీఎం రేవంత్ రెడ్డి నిరంతరం 18 గంటల పాటు ప్రజా సంక్షేమం వారి అభివృద్ధికి అధిక ప్రార్ధన ఇస్తున్నారని ఆయన అన్నారు. రేవంత్ రెడ్డి విప్లవవాది అని ప్రజలు కష్టాలను తెలుసుకున్న అసలైన విప్లవవాది రేవంత్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ అచ్చంపేట నియోజకవర్గం తాను ఏమిటో నిరూపించుకునేందుకు నిరంతరం ప్రజల మధ్యన ఉండి వారి యోగక్షేమాలను తెలుసుకుంటూ నిరంతరం అభివృద్ధి ధ్యేయంగా పాటుపడుతున్నానని అన్నారు అచ్చంపేట నియోజకవర్గం మొదటి విడుదలని యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాల మంజూరు కావడం దానికి సహకరించిన ఎంపీ మల్లురవి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క లకు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు సమీకృత గురుకుల పాఠశాలలో అన్ని కులాలు మతాలు ఉంటాయని అన్నారు నాలుగో తరగతి నుండి ప్రవేశాలు కల్పిస్తామని ఈ పాఠశాలతో నల్లమల ప్రాంతంలోని విద్యార్థుల దశ దిశ మారుతుందని అన్నారు 300 కోట్లతో నిర్మిస్తున్న ఈ గురుకుల విద్యాలయం వల్ల అచ్చంపేట నియోజకవర్గం ఖ్యాతి దేశంలోనే విస్తరిస్తుందని అన్నారు దీంతోపాటు ఏకలవ్య పాఠశాలను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు అదేవిధంగా ఏజెన్సీ ప్రాంతంలో ఏజెన్సీ నవోదయ పాఠశాలను ఏర్పాటు చేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని ఈ పాఠశాలను అతి త్వరలో నియోజకవర్గంలో ఏర్పాటు చేస్తామని అన్నారు కృష్ణా నదిపై వారధిని నిర్మించేందుకు డి పి ఆర్ పూర్తి చేశామని త్వరలోనే ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కలిసి వారధిని నిర్మిస్తామని ఆయన అన్నారు ఈ విషయంపై ఏపీ సీఎం చంద్రబాబుని సైతం కలిసి మాచర్ల మద్దిమడుగు కృష్ణా నదిపై వారిది నిర్మించాలని విన్నవించినట్లు అందుకు చంద్రబాబునాయుడు సానుకూలంగా స్పందించారని ఆయన తెలిపారు అదే విధంగా నియోజకవర్గం లో వివిధ మండలాల్లో ప్రజల సౌకర్యార్థం బ్యాంకులను ఏర్పాటు చేయనున్నట్లు అయినా పేర్కొన్నారు మద్దిమడుగు బకలింగయ్య పల్లి మహాదేవపూర్ ప్రాంతాల్లో సెల్ టవర్లను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు నాలుగైదు నెలల ఏర్పాటు చేస్తామన్నారు అచ్చంపేట ను ప్రత్యేక సుందరీకరణలో భాగంగా పట్టణంలో బతుకమ్మ సంబరాలు అదేవిధంగా ఐ లవ్ ఇండియా నేషనల్ ఫ్లాగ్ ను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు వ్యక్తిగతంగా తాను ఏనాడు రాజకీయాలు చేయలేదని నాటి నుండి నేటి వరకు ప్రజల కొరకే రాజకీయాలు చేస్తున్నారని ప్రజలలో ప్రత్యేకంగా గుర్తింపు కోసం చిరస్థాయిగా నిలబడే పనులను చేయడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు టూరిజం హబ్బు కేంద్ర నిధులతో 100 కోట్లతో అభివృద్ధి చేసేందుకు డిపిఆర్ఓ సిద్ధం చేశామని నల్లమల్లలో టూరిజం హబ్బు ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు మాజీ మంత్రి మహేందర్ నాథ్ పేరున కళా భవన్ ను రెండు ఎకరాల్లో సీతారాల గుట్టలో ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు 60 లక్షల నిధులతో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఉప్పునుంతల మండల పరిధిలోని రాయిచేడు గ్రామ సమీపంలో 300 కోట్లతో నిర్మించ తలపెట్టిన ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాలకు ఎంపీ మల్లు రవితో కలిసి ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఐదు గ్యారంటీ పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని వారు తెలిపారు మేనిఫెస్టోలో ప్రకటించని పథకాలను సైతం సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తూ తెలంగాణ అభ్యున్నతికి నిరంతరం పాటుపడుతున్నారని అన్నారు. అచ్చంపేట నియోజకవర్గాన్ని విద్యాపరంగా అన్ని రంగాల్లో రాష్ట్రంలోనే ముందు వరుసలో ఉంచేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు వారు తెలిపారు. అచ్చంపేట నియోజకవర్గంలో గిరిజన నవోదయ పాఠశాల, ఏకలవ్య పాఠశాలలను త్వరలో అచ్చంపేట నియోజకవర్గంలో నెలకొల్పుతున్నట్లు వారు పేర్కొన్నారు. గత పాలకులు పదేళ్లు తెలంగాణ రాష్ట్ర అని పాలించిన ఎలాంటి అభివృద్ధి చేయలేదని వారు ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజల మండలాలను పొందుతున్న సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రజల నుండి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకే బీఆర్ఎస్ పార్టీ ప్రజలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతూ ఉన్నారని వారు ఆరోపించారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి జిల్లా గ్రంధాలయ చైర్మన్ గంగాపురం రాజేందర్ ఆర్డీఓ మాధవి తాసిల్దార్ ప్రమీల ఎంఈఓ చంద్రశేఖర్ ఉప్పునుంతల మండల పార్టీ అధ్యక్షులు కట్ట అనంతరెడ్డి అచ్చంపేట మాజీ ఎంపీపీ రామనాథం మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి రజిత మల్లేష్ వివిధ శాఖల అధికారులు స్థానిక నాయకులు. పాల్గొన్నారు




## బాలికలు స్వయం సాధికారత సాధించడానికి దృఢ సంకల్పంతో కృషి చేయాలి

- అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్

**వారధి న్యూస్, వనపర్తి టౌన్:**బాలికలు స్వయం సాధికారత సాధించడానికి దృఢ సంకల్పంతో కృషి చేయాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ ఉద్బోధించారు. శుక్రవారం అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వనపర్తి పట్టణంలోని బాలసదన్ లో నిర్వహించిన అంతర్జాతీయ బాలికల దినోత్సవం కార్యక్రమానికి అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాలికలకు సమాజంలో సాధికారత సాధించడానికి ప్రభుత్వం ద్వారా అన్ని అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు.చదువు, ఉద్యోగ విషయాలలో బాలికలకు పుష్కలంగా అవకాశాలు ఉన్నాయని, ప్రభుత్వం ద్వారా బస్సులో సైతం ఉచిత ప్రయాణం కల్పించడం జరిగిందన్నారు. బాలికలు ఉన్నత లక్ష్యాలతో చదువుకొని అనుకున్న లక్ష్యాలను సాధించాలని సూచించారు. అందుకు దృఢ సంకల్పం ఎంతో అవసరం అన్నారు. సాధికారత సాధించేందుకు చదువు ఒక్కటే మార్గమని బాలికలు వారికి కల్పిస్తున్న సహకారాన్ని అందిపుచ్చుకోవాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని లక్ష్మమ్మ, జిల్లా పౌర సంబంధాల అధికారి పి. సీతారం, సిడబ్ల్యూసి మేంబర్స్ వనజ, విష్ణు, విజయ్, డి సి పి ఓ. రాంబాబు, డిఎంసి భాస్కర్,జెండర్ స్పెషలిస్ట్ శ్రీవాణి, సలోమి, ఫైనాన్స్ స్పెషలిస్ట్ సుమ, ప్రమీల, రాజు, పురుషోత్తం, చిల్డ్రన్ హోమ్ సూపర్వైజర్ శ్రీలక్ష్మి, కౌన్సిలర్ సంతోషి, సైదమ్మ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేదలకు ఆసరాగా సీఎం సహాయ నిధి

- ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి..
- ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి

**వారధి న్యూస్ , జగిత్యాల ప్రతినిధి :**నిరుపేదలకు ఆసరాగా సీఎం సహాయ నిధి నిలుస్తుందని,విద్య, వైద్య సదుపాయాలుపొందటం పౌరుల హక్కు అని ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి అన్నారు.శుక్రవారంజగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో జగిత్యాల నియోజక వర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన 208 మంది లబ్ధిదారులకు రూ.59,18,000 విలువ గల సీఎం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా రూ.10 లక్షల వరకు ఉచిత వైద్య సదుపాయం పొందవచ్చని,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డీ ఆరోగ్య శ్రీలో ఉచితంగా అందించే వైద్య సదుపాయాల పరిమితి రూ.5 లక్షల నుండి రు.10 లక్షలకు పెంచారని తెలిపారు.ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా నిరుపేదలకు ఆర్థిక భారం కాకూడదని ఆరోగ్య శ్రీ పథకంలో భాగంగా ఉచిత వైద్య సేవలను వై ఎస్ రాజశేఖర రెడ్డి ప్రవేశపెట్టారని గుర్తు చేశారు.ప్రభుత్వ పరంగా వైద్య సదుపాయం పొందే అవకాశం లేనప్పుడు మాత్రమే ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లాలని సూచించారు.ఆరోగ్య శ్రీ లో అన్ని రకాల వ్యాధులకు ఉచిత వైద్య సదుపాయం అందుబాటులోకి ఉందని అన్నారు.నిరుపేదలకు అవగాహన లేక ఆరోగ్యశ్రీ లో ఉచిత వైద్య సేవల సదుపాయం ఉన్నప్పటికీ ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్తున్నారని,దీని కారణంగా ఆర్థికంగా చితికి పోతున్నారని అన్నారు.ప్రభుత్వ పరంగా అందుబాటు లో ఉన్న వైద్య సదుపాయాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నిమ్స్ లో వైద్య ఖర్చులకు ఎల్ఓసీ పొందే అవకాశం ఉందని,నిమ్స్ లో అన్ని విభాగాల్లో వైద్య సదుపాయం ఆధునిక సౌకర్యాలు ఉన్నాయని అన్నారు.



## బోడుప్పల్ పారిశుధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ

**వారధి న్యూస్, బోడుప్పల్:** దసరా పండుగను పురస్కరించుకుని బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు శుక్రవారం దుస్తులు అందజేశారు. కార్పొరేషన్ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ మరియు కమిషనర్ జి.రామలింగం ఆధ్వర్యంలో దుస్తుల పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్ స్పెక్టర్ బి. నారాయణ రెడ్డి, కమలాకర్, హెల్త్ అసిస్టెంట్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.




## జమిలి ఎన్నికలు సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం

- సిపిఎం రాష్ట్ర నాయకులు జాన్ వెస్లీ

**వారధి న్యూస్,వీపనగండ్ల :**సిపిఎం వీపనగండ్ల మండల కమిటీ సమావేశం పార్టీ మండల కార్యాలయంలో మాజీ సర్పంచ్ ఎం కృష్ణయ్య అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ మాట్లాడుతూ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తోందని, పేద మరియు మధ్యతరగతి ప్రజల నడ్డివిరుస్తోందని ఆరోపించారు. పెరిగిన నిత్యవసర ధరలను తగ్గించాల్సిన అవసరాన్ని ఆయన ప్రస్తావించారు. జాన్ వెస్లీ మాట్లాడుతూ, పెట్రోల్, డీజిల్ ధరలను జిఎస్టీ పరిధిలోకి తీసుకురావాలని, అలాగే కేంద్ర ప్రభుత్వం అధిక టాక్సులు విధించడం వల్ల నిత్యవసర వస్తువుల ధరలు పెరిగాయని చెప్పారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు ప్రభుత్వ రంగ సంస్థలను అమ్ముతూ ప్రజా ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తోందని విమర్శించారు. అంతేకాకుండా, జమిలి ఎన్నికలను సిపిఎం తీవ్రంగా వ్యతిరేకిస్తోందని జాన్ వెస్లీ పేర్కొన్నారు. ఈ చర్యలు సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని, రాష్ట్రాల హక్కులను నులిపేసే ప్రమాదముందని చెప్పారు. మణిపూర్ హింస విషయాన్ని ప్రస్తావిస్తూ, ప్రధాని మోడీ 16 నెలల కాలంలో కూడా ఆ రాష్ట్రానికి వెళ్లకపోవడాన్ని తీవ్రంగా ఖండించారు. ఇజ్రాయిల్‌కు ఆయుధ ఎగుమతులపై తక్షణం నిషేధం విధించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బర్, పుట్ట ఆంజనేయులు, డి బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వెండి కిరీటాల సమర్పణ

**వారధి న్యూస్, జగద్గిరిగుట్ట:** జగద్గిరిగుట్ట కొండపై వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ తన కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవార్లకు రూ. 2,00,005 విలువైన వెండి కిరీటాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, స్వామి వారి ఆశీస్సులతో డివిజన్ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. నవరాత్రుల సందర్భంగా అమ్మవార్లకు మొక్కు చెల్లించుకోవడం చాలా ఆనందంగా ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు కొలుకుల జైహింద్, దేవస్థానం ఈవో కృష్ణమాచార్యులు, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, మల్లేష్ గౌడ్, పాపయ్య గౌడ్, విఠల్ ముదిరాజ్, నరసింహారెడ్డి, తోక యాదగిరి, సాయిలు యాదవ్, సత్య రాజు, గూడా సంతోష్, కమిటీ సభ్యులు ప్రవీణ్ గుప్తా, వెంకటేష్, మహేష్, సమ్మయ్య యాదవ్, నగేష్, ఇంద్ర గౌడ్, శాంతి తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ విప్లవకారుడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- రేవంత్ రెడ్డి పై ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన నాగర్ కర్నూల్ ఎంపీ డా. మల్లు

**వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో:** తమిళనాడు రాష్ట్రంలోని మాజీ ముఖ్యమంత్రి లు జయలలిత, కరుణానిధి లాంటి వాళ్ల గురించి ప్రస్తావన చేస్తున్నప్పుడు ప్రతి పనిలో వాళ్ల పేరు కనిపిస్తుందని అలాగే తెలంగాణ రాష్ట్రంలో వందల ఏళ్లకు గుర్తుండకపోయే విధంగా విద్యా, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పనా భాగంగా కార్యాచరణ చేపడుతున్నటువంటి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి పెరు రాష్ట్రంలో చిరస్థాయిగా నిలిచిపోయే నాయకుడు మరో విప్లవకారుడు డే అని నాగర్ కర్నూలు పార్లమెంట్ సభ్యుడు డా.మల్లురవి అన్నారు.శుక్రవారం ఉప్పునూతల మండలం రాయిచేడి గ్రామ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాల శంకుస్థాపన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ తో కలిసి ఆయన కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి పై ప్రశంసల వర్షాన్ని కురిపించారు.



## చిట్యాల శివారులో సిమెంట్ లారీ దగ్ధం, భారీగా ట్రాఫిక్ జామ్

**వారధి న్యూస్, చిట్యాల:** నల్లగొండ జిల్లా చిట్యాల శివారులో శుక్రవారం ఉదయం సిమెంట్ లారీ అదుపుతప్పి ఎన్హెచ్ 65 డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో లారీ పెట్రోల్ ట్యాంక్ లీక్ అవ్వడంతో మంటలు చెలరేగి లారీ పూర్తిగా ధ్వంసమైంది. అదృష్టవశాత్తూ, ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. డ్రైవర్ అప్రమత్తంగా ఉండి లారీ నుంచి దూకి ప్రాణాలను కాపాడుకున్నాడు.ఈ ప్రమాదం కారణంగా ఎన్హెచ్ 65 పై ట్రాఫిక్ భారీగా నిలిచిపోయింది, ముఖ్యంగా పెద్దకాపర్తి శివారులో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఫైర్ సిబ్బంది మంటలను అదుపు చేశారు, పరిస్థితి ప్రస్తుతం నియంత్రణలో ఉంది.



## మహిళల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

- మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**వారధి న్యూస్, నారాయణపేట:** తెలంగాణలో సంక్షేమ పథకాల అమలులో మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధాన ప్రాధాన్యత ఇస్తోందని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. శుక్రవారం మక్తల్ మండలంలోని మంథన్ గోడ్ గ్రామంలో మహాలక్ష్మి పథకం కింద 474 మంది మహిళలకు సబ్సిడీ గ్యాస్ సిలిండర్ ప్రోసిడింగ్ పత్రాలు లబ్ధిదారులకు ఆయన చేతుల మీదుగా అందజేయబడాయి.ఈ సందర్భంగా వాకిటి శ్రీహరి మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో మహిళలకు 500 రూపాయలకే సబ్సిడీ గ్యాస్ సిలిండర్ అందజేస్తామని ఇచ్చిన హామీ మేరకు పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం మహిళా సంఘాలకు భారీ రుణాలు అందజేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించడం ద్వారా మహిళలకు ప్రయోజనం కలుగుతోందని, అలాగే రానున్న రోజుల్లో ఇంజ రమ్మ ఇళ్లను కూడా మహిళల పేరుతో మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు.కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల అభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, ఆరు గ్యారెంటీల పేరుతో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిపక్షాలు అనవసర ఆరోపణలు చేస్తూ, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిని చూడలేక విమర్శలు చేస్తున్నారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ఎంపీడీవో రమేష్, స్పెషల్ ఆఫీసర్ మిథున్ చక్రవర్తి, కృష్ణయ్య గౌడ్, గణేష్ కుమార్, ఆనంద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ మన సాంప్రదాయాలను దెబ్బతీస్తోంది

- ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి

**వారధి న్యూస్, సూర్యాపేట:** రాష్ట్రంలో బతుకమ్మ పండుగ ఏర్పాట్లలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, మన సాంస్కృతిక సంప్రదాయాలపై దాడులు చేస్తోందని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం ఆయన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు.జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ, బతుకమ్మ పాటలు అంటేనే కాంగ్రెస్ నేత రేవంత్ రెడ్డికి వణుకు పుడుతుందని విమర్శించారు. సౌండ్ సిస్టమ్‌లను లేకుండా చేయడం ద్వారా మహిళల ఆనందాన్ని దెబ్బతీసినట్లు తెలిపారు. రేవంత్ రెడ్డి పాలన ప్రజలను ఇబ్బందుల పాలు చేస్తోందని, తెలంగాణ ప్రజలు అలాంటి నాయకులను విశ్వసించరని ధ్వజమెత్తారు.తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రజలకు కల్పించిన సేవలను గుర్తుచేస్తూ, బతుకమ్మ పండుగకు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చారని, ఈ పండుగను రాష్ట్ర పండుగగా గుర్తించిన ఘనత కేసీఆర్‌కు దక్కుతుందని చెప్పారు. బతుకమ్మ పాటలను ఆపాలని చూస్తే తెలంగాణ ప్రజలు ఊరుకోరని హెచ్చరించారు.ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ అన్నపూర్ణ, వైస్ చైర్మన్ పుట్టా కిషోర్, నాయకులు ఉప్పల ఆనంద్, బూర బాల సైదులు గౌడ్, ఆకుల లవకుశ, నెమ్మాది బిక్షం, మొరిసెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## క్రీడల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంది

- టీపీసీసీ సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి

**వారధి న్యూస్, కోదాడ:** క్రీడల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తోందని టీపీసీసీ నాయకుడు సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కోదాడ బాలుర ఉన్నత పాఠశాలలో ది కోదాడ వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ ఇన్విటేషన్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు.క్రీడల్లో కోదాడకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు ఉందని, ఆ గుర్తింపును మరింత ముందుకు తీసుకెళ్లేందుకు క్రీడాకారులు కృషి చేయాలని సూచించారు. టోర్నమెంట్ లో కోదాడ జట్టు ప్రథమ బహుమతిని గెలుచుకోగా, హుజూర్నగర్ జట్టు ద్వితీయ బహుమతిని, ముత్తుగూడెం జట్టు తృతీయ బహుమతిని, నడిగూడెం జట్టు చతుర్ధ బహుమతిని అందుకున్నాయి.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, వాలీబాల్ జాతీయ క్రీడాకారులు పంది కళ్యాణ్, నరసింహా రావు, చిన్న, కానిస్టేబుల్ ప్రవీణ్ కుమార్, టోర్నమెంట్ దాతలు షేక్ ఆదామ్, బాబా శ్రీనివాస్, న్యాయవాది గంధం కోదండపాణి, క్రీడాకారులు జూలూరి భద్రం, నిర్వాహకులు గంధం రంగారావు, ప్రకాష్ కొండలు తదితరులు పాల్గొన్నారు.



## సమీకృత మార్కెట్ సముదాయ దుకాణాల ఎంపిక పారదర్శకంగా ఉండాలి

**వారధి న్యూస్, వనపర్తి :** వనపర్తి పాత మార్కెట్ యార్డులో నిర్మించిన సమీకృత మార్కెట్ సముదాయ దుకాణాల ఎంపిక పారదర్శకంగా ఉండాలని, ఈ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అధికారులకు సూచించారు.శుక్రవారం, డిప్పు పద్ధతి ద్వారా చేపట్టిన లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమంలో ఎమ్మెల్యే మేఘా రెడ్డి, స్థానిక సంస్థల కలెక్టర్ సంచిత్ గంగ్వార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా, ఆయన మాట్లాడుతూ, "SC, ST, BC, PHC క్యాటగిరీ ప్రకారం ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరాలని, ఇందులో ఎలాంటి పొరపాటు జరగకుండా చూసుకోవాలని" అధికారులకు సూచించారు.ఎంపికైన లబ్ధిదారుల వివరాలను కేటగిరి వారీగా ప్రజలకు అందుబాటులో ఉంచాలని ఎమ్మెల్యే ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు రామకృష్ణా రెడ్డి, మార్కెట్ యార్డ్ జిల్లా అధికారి స్వరంజిత్ సింగ్, టెలికం బోర్డు మెంబర్ శంకర్ ప్రసాద్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవనాలు ప్రారంభం

- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**వారధి న్యూస్ మహబూబ్ నగర్,** అంతర్జాతీయ ప్రమాణాలతో పేద పిల్లలకు నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం బాలా నగర్ మండలం పెద్దాయ పల్లి వద్ద 150 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఇంగ్లీష్ ,తెలుగు మీడియంలలో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు మొదటి విడతగా 5 వేల కోట్ల రూ.లతో 28 నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటుకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి,ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క,రాష్ట్ర రవాణా బి.సి.సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,నేను చర్చించి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు నిర్మాణం డిజైన్ గురించి నిర్ణయం తీసుకుని 18 చోట్ల ఏర్పాటు చేయాలని పత్రికా విలేకరుల సమావేశంలో వెల్లడించినట్లు తెలిపారు.అనంతరం మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం లో బాలా నగర్ మండలం పెద్దాయ పల్లి లో కూడా శంఖు స్థాపన చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.రాష్ట్రం లో మిగతా అన్ని నియోజకవర్గాల్లో కూడా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు నిర్మాణం చేయ నున్నట్లు తెలిపారు.ఈ పాఠశాలల్లో ఎస్సీ ,ఎస్టీ, బీసీ మైనారిటీ పిల్లలందరూ చిన్న నాటి నుండి కలసి మెలసి కులమతాలకు అతీతంగా చదువుకోవచ్చని తెలిపారు. ఈ పాఠశాలల్లో చదువుతోపాటు ,అన్ని వసతులు ఉంటాయని, లైబ్రరీ,ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేస్తున్నామని, క్రీడల వల్ల మానసికంగా విద్యార్థులు ఎదుగుతారని చెప్పారు. 4 వ తరగతి నుండి ఇంటర్ మీడియట్ వరకు,120 మంది టీచర్ లు,2500 మంది విద్యార్థులకు విద్యా బోధన చేయనున్నట్లు తెలిపారు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల శంకుస్థాపనతో తెలంగాణకు ఒక రోజు ముందుగానే దసరా పండుగ వచ్చిందని అన్నారు. జడ్చర్ల నియోజకవర్గం పెద్దాయ పల్లి గ్రామం లో ఇంటెగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణాన్ని 8 నెలల్లో పూర్తి చేస్తామని అన్నారు .విద్య తోనే అభివృద్ధి సాధ్యమని,పేదవానికి చదువు చెప్పిస్తేనే కుటుంబంతో పాటు, రాష్ట్రం, దేశం బాగుపడుతుందని, అందువల్ల పేదలందరూ తమ పిల్లలను ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. 25 ఎకరాల సువిశాల ప్రదేశంలో ఈ పాఠశాలలను చేపట్టడం జరిగిందని అన్నారు తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే 70 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చామని ,త్వరలోనే 1,30,000 ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇవ్వనున్నామని చెప్పారు. స్కిల్ యూనివర్శిటీని ఏర్పాటు చేసి పాఠశాల విద్యార్థుల నుండి డిగ్రీ విద్యార్థులకు ఉద్యోగ a అవకాశాలు కల్పించేందుకు శిక్షణ నివ్వనున్నట్లు తెలిపారు.రైతుల సంక్షేమంలో భాగంగా ఏకకాలంలో 18 వేల కోట్ల రూ.లతో 2 లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేయడం జరిగిందని, రెండు లక్షల కన్నా మించి రుణాలు ఉన్నవారి రుణాలు కూడా త్వరలోనే మాఫీ చేయనున్నామని మంత్రి వెల్లడించారు. గత ప్రభుత్వం ఐదు విడతల్లో లక్ష రూ. ల రుణ మాఫీ చేసిందని గుర్తు చేశారు.200 యూనిట్ లు వినియోగించే వారికి ఉచిత విద్యుత్,మహిళలకు అర్.టి.సి బస్సు లో ఉచిత రవాణా సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు.100 కోట్ల మంది మహిళలు ఇప్పటి వరకు ఉచితంగా అర్.టి.సి.బస్సుల్లో ప్రయాణించి నట్లు తెలిపారు..ఉద్యోగులకు ఒకటో తారీఖున జీతాలు చెల్లిస్తున్నట్లు తెలిపారు.

తెలంగాణలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఆద్వర్యంలో ప్రభుత్వం ఏర్పడిన 10 నెలల కాలం లో మూడు నెలల్లో ఎన్నికలు పోగా మిగతా 7 నెలల కాలం లోనే పేదవారికి, రైతులకు,అన్ని వర్గాల ప్రజలకు దేశంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. జరిగిందన్నారు ఇండ్లు లేని పేదవారికి 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తామని ,రానున్న నాలుగున్నర సంవత్సరాలు అందరికీ అందుబాటులో ఉండడమే కాకుండా ,అన్ని ప్రభుత్వ అభివృద్ధి పథకాలను అందిస్తామని తెలిపారు. బాలా నగర్ లో అతిథి గృహం,జడ్చర్ల లో అర్&బి అతిథి గృహం కు రిపేరు కు నిధులు మంజూరు చేయనున్నట్లు తెలిపారు జడ్చర్ల శాసన సభ్యులుఅనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ 150 కోట్ల రూ.ల తో 18 ఎకరాలలోబాలా నగర్ మండలం పెద్దాయ పల్లి లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల కు శంకుస్థాపన చేసుకుంటున్నట్లు తెలిపారు.40 ఎకరాల స్థలం మిగతా స్థలం లో క్రికెట్ స్టేడియం నిర్మాణం కు ప్రతి పాదనలు పంపినట్లు తెలిపారు.అన్ని పాఠశాలలకు csr నిధులతో పాఠశాలల్లో రిపేర్ లు వచ్చే 4సంవత్సరాల లో చేయనున్నట్లు తెలిపారు. మహబూబ్ నగర్ శాసన సభ్యులు యెన్నం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు నిర్మాణం చేపట్టి కొత్త అధ్యాయం కు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు రాష్ట్రప్రభుత్వం 10 నెలల పరిపాలన లో ఆలోచన చేసి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలకు పునాది వేసినట్లు తెలిపారు.విద్యా రంగం లో రాష్ట్రం ను దేశం లో నంబర్ 1 గా రూపొందించేందుకు ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి ఆద్వర్యం లు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

రాష్ట్ర మైనార్టీ కమిషన్ చైర్మన్ ఒబే దుల్లా కొత్వాల్ మాట్లాడుతూ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు తో బాలా నగర్ ఎడు కేషన్ హబ్ గా రూపొందుతుందని అన్నారు.ప్రైవేట్ కు దీటుగా పేదలకు నాణ్యమైన విద్య అంద నుందని అన్నారు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య కు అత్యంత ప్రాధాన్యత నిస్తోందని అన్నారు.మొదటి విడతలో రాష్ట్రం లో 28 నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటుకుకృతనిశ్చయంతో ఈ రోజు శంకుస్థాపన చేసుకుంటున్నట్లు తెలిపారు ఎస్.సి.,ఎస్.టి.,బి. సి.,మైనార్టీ పిల్లలకు నాణ్యమైన విద్యా బోధన ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా అందుతుందని అన్నారు.విద్యార్థులు తమ కెరీర్ లో మంచి గా సెటిల్ అయ్యేందుకు పునాది ఏర్పడుతుందని అన్నారు.ఎస్.పి.డి.జానకి మాట్లాడుతూ తాను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నట్లు తెలిపారు.విద్యార్థులకు నాణ్యమైన విద్య కు దోహదం కానున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మోహన్ రావు,జడ్.పి.సి. ఈ. ఓ వెంకట రెడ్డి,డి.అర్.డి.అర్ నర్సింహులు,బి.సి.సంక్షేమ అధికారిణి ఇందిర,డి. ఈ. ఓ రవీందర్,అర్&బి ఈ ఈ దేశ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## అంతర్జాతీయ స్థాయి విద్య కోసం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్

- రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**వారధి న్యూస్, సిద్దిపేట:** రాష్ట్ర రవాణా, బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్రవారం హుస్నాబాద్ నియోజకవర్గంలోని కోహెడ మండలంలోని తంగలపల్లి గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల కాంప్లెక్స్‌కు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో, మంత్రి మాట్లాడుతూ, "అంతర్జాతీయ స్థాయిలో విద్యా రంగానికి కృషి చేయడానికి యంగ్ ఇండియా స్కూల్స్ ఏర్పడుతున్నాయి" అని తెలిపారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల కాంప్లెక్స్ నమూనాలను వీడియో రూపంలో ప్రదర్శించారు. 28 నియోజకవర్గాల్లో ఇలాంటి పాఠశాల కాంప్లెక్స్‌లకు శుక్రవారం భూమి పూజ చేయాలని ముఖ్యమంత్రి మరియు ఉప ముఖ్యమంత్రి ఆదేశించారని మంత్రి పేర్కొన్నారు.

"విద్యార్థి నాయకుడిగా మీ అందరి ఆశీర్వాదంతో హుస్నాబాద్ ఎమ్మెల్యే అయి మంత్రి అయ్యాను. విద్య, వైద్యం, టూరిజం, పరిశ్రమలు, వ్యవసాయం, ఉపాధి కల్పన అన్నింటిపై దృష్టి పెట్టాను," అన్నారు పొన్నం ప్రభాకర్.జీవో 190 ద్వారా నాలుగు గురుకులాలు ఒకే కాంప్లెక్స్‌గా రూపొందించబడ్డాయని, నాలుగవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు ఇక్కడే చదువుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. రాష్ట్రంలో 25 వేల పాఠశాలలకు 1100 కోట్లతో మౌలిక వసతులు అందించారని, స్కూల్‌లకు ఉచిత విద్యుత్, శానిటేషన్, పానీయాలు అందించడంతో పాటు ఉపాధ్యాయుల ప్రమోషన్లను కూడా నిర్వహించారని తెలిపారు.ఈ పాఠశాలలకు 5 వేల కోట్లతో నిర్మాణం జరుగుతుండగా, ప్రతి పాఠశాల నిర్మాణానికి 180 కోట్లు ఖర్చు అవుతుందని తెలిపారు. "అన్ని వాతావరణాలకు అనుగుణంగా ఈ భవనాలను నిర్మిస్తాము" అని మంత్రి పేర్కొన్నారు.సర్కార్ స్థలాలను కాపాడుకోవాలని, యువతికి మరింత అవకాశాలు కల్పించడానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవో, ఎమ్మార్వో మరియు ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.



## క్రీడా స్ఫూర్తితో యువత భవిష్యత్తులో ఎదగాలి

- యువత రాష్ట్రస్థాయిలో పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలి
- క్రికెట్ టోర్నమెంట్లో మొదటి విజేతగా రమేష్ టీం నిలిచింది.
- ద్వితీయ టీం విజేతగా శంకర్ రాథోడ్

**వారధి న్యూస్, షాద్ నగర్ :** క్రీడాకారులను ప్రోత్సహించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని దాతలు అన్నారు. దసరా మహోత్సవ సందర్భంగా ఫరూఖ్ నగర్ మండలం వెలి జర్ల గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు.క్రీడా స్ఫూర్తితో యువత భవిష్యత్తులో ఎదగాలని సూచించడానికి ఈ క్రికెట్ టోర్నమెంట్ (CPL2) మంచి ఉదాహరణగా నిలిచింది. గత మూడు రోజులుగా సాగిన ఈ టోర్నమెంట్ లో రమేష్ టీం మరియు శంకర్ రాథోడ్ టీం ఫైనల్లో తలపడగా, రమేష్ టీం మొదటి విజేతగా నిలించింది . రెండవ టీం విజేతగా శంకర్ నిలిచారు.రమేష్ టీం 91 రన్స్ చేస్తే, ప్రభు మహారాజు 51 రన్స్ తో మంచి ఆట తీరుతో ప్లేయర్ ఆఫ్ దా మ్యాచ్ గా నిలిచాడు. శంకర్ రాథోడ్ టీం తక్కువ స్కోర్ తో ఆల్ అవుట్ కావడం విశేషం.ఎమర్జింగ్ ప్లైయర్ జితిందర్,ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ గా కావాలి వంశీ ఎంపిక కావడం, బెస్ట్ బౌలర్ అవార్డు కావలి వంశీకి రావడం, బెస్ట్ బ్యాట్స్ మెంట్ గా ప్రభు ఎంపిక కావడం టోర్నమెంట్ కి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విజేతలకు టిఆర్ఎస్ యువనేత పత్లవత్ సంతోష్ బిఎస్పి పార్టీ మండల అధ్యక్షుడు తుప్పరీ కుమార్, ఆర్ బాబు, చందర్, గ్రామ సెక్రటరీ యాదయ్య, హరి చందర్ దాస్య నాయక్,చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు. యువతను జిల్లా రాష్ట్రస్థాయిలో తమ ప్రతిభను చాటి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సంతోష్ ఆకాంక్షించారు. యువతను ఆయా క్రీడా రంగాలలో ఉన్నతంగా ఎదిగేందుకు తమ వంతుగా సహాయ సహకారాలు అందిస్తూ ప్రోత్సాహకాలు అందిస్తామని పేర్కొన్నారు. అదే విధంగా అమ్మ ఫార్మసీ యజమానానికి తదితర దాతల సేవలకు టీం సభ్యులు దన్యవాదాలు తెలిపారు.ఈ కార్యమంలో మోహన్ నాయక్, శీను నాయక్, గోపాల్, చందర్, శివ,రమేష్, తుప్పరి విక్రమ్, ప్రభు, సంతోష్, తదితరుల పాల్గొన్నారు.



## శ్రీ ఉమామహేశ్వర దేవాలయ పాలకమండలి సభ్యురాలికి మార్కెట్ కమిటీ మెంబర్లను సన్మానించిన ముస్లిం సోదరులు

**వారధి న్యూస్, నాగర్ కర్నూల్ బ్యూరో:** అమ్రాబాద్ మండలం మన్నూరు గ్రామంలో రెండు ఉన్నత పదవులు పొందిన శ్రీ ఉమామహేశ్వర దేవాలయం పాలకమండలి సభ్యురాలు సంబు శోభా వెంకటరమణ, అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ హనుమంత్ రెడ్డి లను శుక్రవారం సాయంత్రం స్థానిక ముస్లిం సోదరులు పూలదండలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఓం చౌరస్తాలు జరిగిన ఈ కార్యక్రమానికి ముస్లింలు పదవులు పొందిన వారికి ఎండి ఇస్మాయిల్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మండల కోపషన్ నెంబర్ అబ్దుల్ రహీం, జూలూరి సత్యనారాయణ, జాఫర్, రాజు నాయక్ ,లాల్ సింగ్, పాండు, ప్రతాప్, మాజీ ఎంపిటిసి శివాజీ, చంద్రమౌళి, కొండపల్లి వెంకటయ్య ,గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యవసాయ అధికారులు అన్నదాతలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలి

**వారధి న్యూస్, వనపర్తి:** వనపర్తి నియోజకవర్గ పరిధిలోని వ్యవసాయ అధికారులు అన్నదాతల సమస్యలను ఎల్లవేళలా పరిష్కరించడానికి సిద్ధంగా ఉండాలని ఎమ్మెల్యే గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన వ్యవసాయ శాఖ సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, "రైతులకు రుణమాఫీపై అవగాహన కల్పించడం, వరద నష్టంపై ప్రత్యేక దృష్టి సారించడం, మరియు గ్రామ గ్రామాన కొనుగోలు కేంద్రాలను సమర్థంగా ఏర్పాటు చేయడం అవసరం" అని తెలిపారు.ఎమ్మెల్యే మేఘారెడ్డి, రైతులకు సంబంధించిన అనేక సమస్యలను క్షేత్రస్థాయిలో విచారించి వివరాలను నమోదు చేయాలని సూచించారు. ఆధార్ కార్డు, కుటుంబ సభ్యుల నిర్ధారణ, మరణించిన వారి వివరాలను సమగ్రంగా పరిశీలించాలని ఆయన ఆకాంక్షించారు.ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతుల వివరాలను కూడా నమోదు చేయాలని ఆయన చెప్పారు. "రవాణా సమస్యలను గుర్తించి, వేరుశనగ వంటి పంటలపై సాగు వివరాలను అంచనావేసి సిద్ధం చేయాలి" అని ఆయన stressed చేశారు.విభాగంలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడానికి జాబితా తయారుచేయాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి గోవింద నాయక్, ఎడీఏ శివ నాగిరెడ్డి మరియు వివిధ మండలాల అధికారులు పాల్గొన్నారు.



# 5 అంశాలపై ఇంటింటి సర్వే

- కులగణనపై ఉత్తర్వులు జారీ
- 60 రోజుల్లో పూర్తిచేయాలని ఆదేశాలు
- కులగణన పూర్తయ్యాకే స్థానిక ఎన్నికలు

**వారధి, స్టేట్ బ్యూరో:**
రాష్ట్రంలో సమగ్ర కుల గణనపై ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కుల గణన చేసే బాధ్యతను ప్రణాళిక శాఖకు అప్పగిస్తూ అరవై రోజుల్లో సర్వే పూర్తి చేయాలని సీఎస్ శాంతికుమారి ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే చేయనున్నట్లు జీవోలో ప్రభుత్వం తెలిపింది. సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయ, కుల సర్వే చేయాలని ఆదేశించింది. బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఇతర వెనకబడిన వర్గాల అభివృద్ధి కోసం సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయ అవకాశాలు కల్పించేందుకు అవసరమైన ప్రణాళికలు చేసేందుకు సర్వే చేయనున్నట్లు తెలిపింది. ఈ సర్వే ఆధారంగానే స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణనపై ఇప్పటికే కమిటీలతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశాలు నిర్వహించారు.బీసీ కులగణనను 60 రోజుల్లో పూర్తి చేయాలని ఇప్పటికే అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఆ కులగణన పూర్తయితే వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లొచ్చని ప్రభుత్వం భావిస్తోంది. దీంతో వీలైనంత వేగంగా ఈ ప్రక్రియను పూర్తి చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈ నేపథ్యంలోనే సీఎస్ శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. బీసీ సామాజిక, ఆర్థిక కులసర్వేపై బిహార్, కర్ణాటకతో పాటు పలు రాష్ట్రాలు అనుసరించిన విధానాలపై తాజాగా అధికారులు సీఎం రేవంత్ రెడ్డికి వివరించారు.బీసీ కులగణన మూడు నెలల్లో పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని గత నెల సెప్టెంబరులో తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. ఆ కులగణన పూర్తి చేసి నివేదికను సమర్పించాలని ప్రభుత్వానికి సూచించింది. ఎర్ర సత్యనారాయణ అనే వ్యక్తి 2019లో బీసీ కులగణన చేయాలని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కొద్ది రోజుల క్రితం దానిపై విచారించిన హైకోర్టు సీజే ధర్మాసనం మూడు మాసాల్లో బీసీ కులగణన ప్రక్రియ పూర్తి చేయాలని ప్రభుత్వానికి ఆదేశిస్తూ పిటిషన్‌పై విచారణను ముగించింది. ఈ నేపథ్యంలోనే సమగ్ర కులగణనపై ప్రభుత్వం తాజా ఉత్తర్వులను జారీ చేసింది. వీలైనంత వేగంగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని సంబంధిత ప్రణాళిక శాఖను ఆదేశించింది.





## అదనపు తరగతుల నిర్మాణానికి శంకుస్థాపన

- బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యుడు గడ్డం వినోద్ వెంకటస్వామి

**వారధి న్యూస్, మంచిర్యాల:** బెల్లంపల్లి నియోజకవర్గం నేన్నల్ మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో 3 కోట్ల 25 లక్షల నిధులతో అదనపు తరగతుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యుడు గడ్డం వినోద్ వెంకటస్వామి పాల్గొన్నారు. అనంతరం, కాటమయ రక్ష పథకంలో భాగంగా గీత కార్మికులకు సేఫ్టీ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే వినోద్ వెంకటస్వామి, "తెలంగాణ రాష్ట్రంలోని గీత కార్మికులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎల్లవేళలా అండగా ఉంటారని" పేర్కొన్నారు.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజల అభివృద్ధి, ముఖ్యంగా గీత కార్మికుల అభ్యున్నతికి ముఖ్యంగా కృషి చేస్తుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## చోరీ ఆవుల విక్రయాల మాఫియా

- గంట్లవెల్లి పరిధిలోని సంఘటన

**వారధి న్యూస్, షాద్ నగర్:** చోరీ ఆవులను విక్రయిస్తూ అక్రమ ఆస్తులను కూడా పెట్టుకుంటున్న వైనం. ఫరూఖ్ నగర్ మండలం వెలి జర్ల గ్రామ వాసి ఆవు చోరీకి గురైంది. బాధితుడు ఆచూకీ కోసం స్థానిక పరిధిలోని ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించగా ఒక వెహికల్ లో చోరీకి గురైన దృశ్యాలు నిక్షిప్తం అయ్యాయి. దీంతో ఆ వెహికల్ ఆవును అపహరించుకుపోయిన దృశ్యాలు కనిపించాయి. గంట్లవెల్లి ప్రాంతంలోని నందిగామ శ్రీధర్ బి బి జి వెంచర్ ఆపోజిట్ ఆవుల షెడ్డు లో చోరీకి గురైన 3 ఆవులు కనిపించాయి. ఇక్కడ అదొక్కటే కాక మరికొన్ని ఆవులు అక్రమ క్రయవిక్రయాల దందా కొనసాగుతుందని బాధితుడు ఆరోపిస్తున్నారు.రాత్రి సమయాలలో నిర్మానుష ప్రదేశాలలో పశువుల పాక లో పాడి పశువులను ఎత్తుకెళ్లి విక్రయిస్తూ ఉన్న మాఫియా బట్టబయలైంది. దీనిపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదుతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపడుతున్నారు. ఒక్కొక్కరుగా బాధితులు ముందుకు వస్తున్నారు. ఆవులు చోరీకి గురైన వారు గంట్లవెల్లి షెడ్డులో చూసుకోవాలని సూచించారు. ఇలాంటి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.




## సైకిల్ తొక్కుతూ విధులకు హాజరవుతున్న ట్రాఫిక్ సిఐ

- కాలుష్యా నివారణ కోసమే నా వంతు ప్రయత్నం
- బేగంపేట్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఆనంద్

**వారధి న్యూస్, హైదరాబాద్ :** గ్రేటర్ హైదరాబాద్ లో రోజువారీగా లక్షలాది వాహనాలు రోడ్డు పై తిరగడంతో కాలుష్యం పెరిగిపోయింది . ఒక వినూత్న రీతిలో బేగంపేట్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఆనంద్ కాలుష్య నివారణ కోసం , తను సైకిలు తొక్కుతూ విధులకు హాజరవుతున్నారు . బేగంపేట్ పరిసరాల ప్రాంతాలలో సైకిల్ పై న పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. ఆయన సరళతను చూసి స్థానికులు ట్రాఫిక్ సిఐ ని అభినందించారు. సైక్లింగ్ చేయడం వల్ల ఆరోగ్యం కూడా బాగుంటుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఇలా విధులు నిర్వహిస్తూ, తన ఆరోగ్యం కాపాడుకోవడంతోపాటు కాలుష్య నివారణ కోసం తన వంతు కృషి చేసినట్టు అవుతుందని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. ప్రతి ఒక్కరూ చిన్న చిన్న దూరాలకు మోటార్ సైకిల్ పై వెళ్లకుండా , సైకిల్ తొక్కుతూ వెళ్లి కాలుష్య నివారణకు అందరు కృషి చేయాలని ఈ సందర్భంగా బేగంపేట్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ హైదరాబాద్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.


## స్వీపర్‌గా పని చేస్తూ కూతురిని టీచర్ చేసిన తండ్రి



**వారధి న్యూస్, పానుగల్:** మాధవరావుపల్లి గవర్నమెంట్ స్కూల్‌లో స్వీపర్‌గా పనిచేస్తున్న మండ్ల వెంకటయ్య తన కూతురు వనితను బాగా చదివించి సెకండరీ గ్రేడ్ టీచర్ (SGT)గా నిలిపాడు. వెంకటయ్య కష్టపడి పని చేస్తూ తన ఒక్కగానొక్క కూతురి విద్యకు ప్రాధాన్యం ఇచ్చి, వనితను సెకండరీ గ్రేడ్ టీచర్‌గా స్థిరపడేలా చేయడం పట్ల గ్రామస్థులందరూ ముచ్చటించారు.వనిత SGT ఉద్యోగం సాధించడం పట్ల గ్రామస్థులు ఆమె కుటుంబాన్ని అభినందించారు. ఇది గ్రామంలో విద్యకు, కృషికి ప్రాధాన్యమిస్తున్న గొప్ప ఉదాహరణగా నిలిచింది.

## గాంధీ ఆసుపత్రి నుండి అదృశ్యమైన పేషెంట్

**వారధి న్యూస్, హైదరాబాద్ :** సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రిలో వైద్యం కోసం వచ్చిన పేషెంట్ అదృశ్యమైన సంఘటన చోటుచేసుకుంది. చిలకలగూడ పోలీస్ స్టేషన్ ఎస్ ఐ ఆంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం పేషంట్ కామారెడ్డి జిల్లా పిట్ల పట్టణం మండలం,చిల్లగించి గ్రామ కి చెందిన బెంగారి లింగం (38) అనారోగ్యంతో గాంధీ ఆసుపత్రిలో అడ్మిట్ అయ్యాడు. రోగి సాయకుడు అతడి బావమ్మర్ది కృష్ణ గాంధీ ఆస్పత్రి ఆవరణంలో వెయిటింగ్ హాల్ వరకు వెళ్లి వచ్చేసరికి తన బావ లింగం కనిపించలేదు. గాంధీ హాస్పిటల్ లో అంతటా వెతికిన కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. గాంధీయ ఆసుపత్రి నుంచి వెళ్లిపోయిన పేషంట్ లింగం ఎవరికైనా కనపడితే స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని తెలిపిన ఎస్ ఐ ఆంజనేయులు.



## టాటా ట్రస్ట్ చైర్మన్‌గా నోయల్ టాటా..

- రతన్ టాటా స్థానంలో ఏకగ్రీవంగా ఎంపిక..

**వారధి న్యూస్, ముంబయి:**
పారిశ్రామిక దిగ్గజం రతన్ టాటా నిన్న (శుక్రవారం) ముంబైలో కన్నుమూసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన తర్వాత.. టాటా ట్రస్ట్ గ్రూప్ లకు చైర్మన్ గా.. నోయెల్ టాటా నియమితులయ్యారు. అక్టోబర్ 11న ముంబయిలో జరిగిన సమావేశంలో ఆయన నియామకం ఏకగ్రీవంగా జరిగినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా.. ప్రస్తుతం దేశమంతట ప్రజలు రతన్ టాటా మరణం పట్ల తీవ్ర శోకసంద్రంలో ఉన్నారు.

నోయల్ టాటా విషయానికి వస్తే.. ఆయన రతన్ టాటాకు వరుసకు సోదరుడు అవుతాు. సవతి తల్లి.. సిమోన్ టాటా కుమారుడు. ఆయన ఇదివరకే టాటా గ్రూప్ లోని వివిధ కంపెనీల్లో కీలకమైన బాధ్యతల్లో ఉన్నారు.ట్రెంట్, వోల్టాస్, టాటా ఇన్వెస్ట్ మెంట్ కార్పొరేషన్, టాటా ఇంటర్నేషనల్ వంటి దిగ్గజ కంపెనీలకు చైర్మన్ గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నట్లు తెలుస్తోంది.

అదే విధంగా.. స్టీల్, టైటాన్ లకు వైస్ చైర్మన్ గా కడా ఉన్నారు. దీనితో పాటు.. శ్రీ రతన్ టాటా ట్రస్ట్ బోర్డులోను నోయల్ మెంబర్ గా కొనసాగుతున్నారు. అయితే.. తొలుత టాటా గ్రూప్ పగ్గాలపై అనేక రూమర్స్ వైరల్ అయ్యాయి. కానీ చివరకు మాత్రం ట్రస్ట్ సభ్యులు.. నోయల్ టాటావైపు మొగ్గుచూపినట్లు తెలుస్తోంది.

రతన్ టాటా అంతిమ సంస్కారాలను మహా రాష్ట్ర సర్కారు అధికార లాంఛనాలతో నిన్న (శుక్రవారం) ముంబైలో పూర్తి చేసింది . రతన్ టాటా మరణం పట్ల అన్ని రంగాల వారు తీవ్ర మనోవేదనకు గురైనట్లు తెలుస్తోంది. ఒక సామాన్యుడు.. ఏవిధంగా అంచెలంచెలుగా ఎదిగి ఒక ఉన్నతస్థానంలో ఎదగాడని చెప్పటానికి రతన్ టాటా జీవితమే కళ్ల ముందు కన్పిస్తున్న లైవ్ ఎగ్జాంపుల్ అని అంటున్నారు. తన జీవితంలో ఎదురైన సవాళ్లను, మెట్లుగా మల్చుకొని మరీ కష్టపడి ఈ విధంగా టాటా గ్రూప్ సామ్రాజ్యంను ఏర్పాటు చేశాడు.




## గాంధీ ఆస్పత్రిలో వరల్డ్ ఎగ్ డే సెలబ్రేషన్

**వారధి న్యూస్, హైదరాబాద్ :** సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రిలో వరల్డ్ ఎగ్ డే సందర్భంగా శుక్రవారం ప్రత్యేక ఎగ్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా గుడ్డులోని పోషక విలువలు, దానితో కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి నిపుణులు వివరించారు. ఈ సందర్భంగా 6వేలు గుడ్లను గాంధీ హాస్పటల్ పంపిణీ చేశారు. ప్రతి రోజు అందరూ గుడ్డు తప్పనిసరిగా తినాలని సూచించారు. ప్రతిరోజు గుడ్డు తీసుకోవడం వల్ల సమృద్ధిగా పోషకాలు మన బాడికి సమకూరుతాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గాంధీ ఆస్పత్రి సూపర్డెంట్ ప్రొఫెసర్ రాజకుమారి, ఆస్పత్రి డాక్టర్స్ , సిబ్బంది పాల్గొన్నారు.



## దుర్గామాత పూజలు చేసిన గ్రేటర్ మేయర్

**వారధి న్యూస్, హైదరాబాద్ :** విజయదశమి పర్వదినాన పురస్కరించుకొని శుక్రవారం జీఎస్ఎంసి ప్రధాన కార్యాలయంలో మేయర్ గద్వాల విజయలక్ష్మి దుర్గామాత పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో సిబ్బందితో కలిసి సాంప్రదాయ బద్ధంగా పూజ కార్యక్రమాలు నిర్వహించారు. దుర్గామాత ఆశీస్సులతో గ్రేటర్ హైదరాబాద్ ప్రజలు సుభిక్షంగా శాంతి యుతంగా ఉండాలని ప్రార్థన చేసినట్టు ఆమె తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన గ్రేటర్ హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి.



## డీఎస్పీగా క్రికెటర్ సిరాజ్

- నియామకపత్రాలిచ్చిన డీజీపీ జితేందర్
- ఆ వెంటనే బాధ్యతల స్వీకరణ

**వారధి, స్టేట్ బ్యూరో:**
క్రికెటర్ మహ్మద్ సిరాజ్ అధికారికంగా డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అయ్యాడు. శుక్రవారం డీజీపీ జితేందర్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం, పోలీస్ శాఖకు సిరాజ్ ధన్యవాదాలు తెలిపాడు. ఈ కార్యక్రమంలో ఎంపీ అనిల్ కుమార్ యాదవ్‌తోపాటు, టీజీఎంఆర్ఈఐఎస్ అధ్యక్షుడు మహ్మద్ ఖురేషీ పాల్గొన్నారు. సిరాజ్‌కు ఆర్థిక సాయంతోపాటు గ్రూప్ 1, డీఎస్పీ పోస్టు కేటాయించాలని గత కేబినెట్ సమావేశంలో నిర్ణయించారు.

**600 గజాల స్థలం..**
అలాగే, జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 78లో 600 గజాల స్థలాన్ని కూడా కేటాయించారు. ఇదే క్రమంలో డీఎస్పీగా నియామక పత్రం అందజేశారు. అంతర్జాతీయ స్థాయిలో దేశం కోసం క్రికెట్ ఆడుతూ, తెలంగాణ రాష్ట్రానికి గొప్ప పేరు, గౌరవాన్ని తెచ్చాడని కాంగ్రెస్ ప్రభుత్వం సిరాజ్‌కు రావార్డ్, పదవి అందించింది. కొద్ది రోజుల క్రితం బాక్సర్ నిఖత్ జరీన్‌కు కూడా డీఎస్పీగా ఉద్యోగం ఇచ్చింది. సీఎం రేవంత్ రెడ్డి చేతులమీదుగా ఆమె పోలీస్ లాఠీ అందుకుంది.



## నవంబర్ 17, 18 తేదీల్లో గ్రూప్–3 పరీక్షలు

**షెడ్యూల్ విడుదల చేసిన టీజీపీఎస్సీ**

**వారధి, స్టేట్ బ్యూరో:**
తెలంగాణలో గ్రూప్ 3 అభ్యర్థులకు రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (TGPSC) కీలక అప్‌డేట్ ఇచ్చింది. నవంబర్ 17, 18 తేదీల్లో పరీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించిన కమిషన్.. తాజాగా షెడ్యూల్‌ను విడుదల చేసింది. పరీక్షలకు వారం రోజుల ముందునుంచి హాల్ టికెట్లు అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపింది. అలాగే.. TSPSC Group 3 మోడల్ ఆన్సర్ బుక్‌లెట్లను వెబ్‌సైట్ https://websitenew.tspsc.gov.in/ లో ఉంచినట్లు టీజీపీఎస్సీ వెల్లడించింది. ఈ నోటిఫికేషన్ ద్వారా మొత్తం 1388 గ్రూప్ 3 పోస్టులను భర్తీ చేయనున్నారు.



## చెన్నై శివారులో ఘోర రైలు ప్రమాదం..

- గూడ్స్ రైలు ఢీకొట్టిన ఎక్స్‌ప్రెస్‌రైలు
- పట్టాలు తప్పిన నాలుగు కోచ్‌లు
- ఏసీ బోగీల్లో మంటలు
- 50 మందికి పైగా ప్రయాణికులకు గాయాలు

**వారధి న్యూస్, చెన్నై:**
తమిళనాడులో శుక్రవారం రాత్రి ఘోర రైలు ప్రమాదం సంభవించింది. తిరువల్లూరు జిల్లాలో గూడ్స్ రైలును ఎక్స్‌ప్రెస్ రైలు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో పలు భోగీలు పట్టాలు తప్పగా..నాలుగు ఏసీ కోచ్‌ల్లో మంటలు చెలరేగాయి. రైలు నెంబరు 12578 మైసూరుదర్భంగా భాగమతి ఎక్స్‌ప్రెస్.. చెన్నై సమీపంలోని కావరాయ్‌పెట్టాయ్ స్టేషన్ వద్ద ఆగి ఉన్న గూడ్స్ రైలును ఢీకొట్టినట్టు అధికారులు వెల్లడించారు. ఈ ఘటన రాత్రి 8.50 గంటలకు చోటుచేసుకుందని తెలిపారు. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న రైల్వే సిబ్బంది, పోలీసులు, ఎన్డీఆర్ఎఫ్ దళాలు అక్కడకు చేరుకున్నాయి. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. అయితే, ప్రమాదంలో ఎవరైనా గాయపడ్డారా? అనేది మాత్రం తెలియరాలేదు. ప్రమాదం గురించి పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.
ఈ ఘటనతో నెల్లూరుచెన్నై మధ్య రైళ్ల రాకపోకలు నిలిచిపోయాయి. చెన్నై నుంచి ఢిల్లీకి వెళ్లాల్సిన తమిళనాడు ఎక్స్‌ప్రెస్ రైలును రద్దుచేశారు. ప్రాథమిక సమాచారం ప్రకారం ఈ ఘటనలో 20 మంది ప్రయాణికులు గాయపడినట్టు సమాచారం. వారిని చికిత్స కోసం సమీపంలోని ఆస్పత్రికి తరలించినట్టు తెలుస్తోంది. మొత్తం 12 బోగీలు పట్టాలు తప్పినట్టు తెలుస్తోంది. వీటిలో నాలుగు ఏసీ కోచ్‌లు, రెండు అన్‌రిజర్వ్‌డ్ కోచ్‌లు ఉన్నాయని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ప్రమాద సమాచారం కోసం దక్షిణ రైల్వే చెన్నైలో హెల్ప్‌లైన్ నెంబర్లు ఏర్పాటు చేసింది.

8
శనివారం,
12.10.2024
విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com

# Movie Time మూవీ టైమ్



## 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో' టీజర్

కార్తికేయ 2 చిత్రంతో నేషనల్ రేంజ్ పాపులారిటీని సంపాదించుకున్న హీరో నిఖిల్ ఇప్పుడు పలు క్రేజీ ప్రాజెక్ట్స్‌తో బిజీగా ఉంటోన్న సంగతి తెలిసిందే. అందులో భాగంగా నిఖిల్ కథానాయకుడిగా వైవిధ్యమైన సినిమాలతో తనదైన గుర్తింపు సంపాదించుకున్న దర్శకుడు సుధీర్ వర్మ దర్శకత్వంలో నటిస్తోన్న యాక్షన్ ఎంటర్‌టైనర్ అప్పుడో ఇప్పుడో ఎప్పుడో. స్వామి రారా, కేశవ వంటి బ్లాక్ బస్టర్ చిత్రాల తర్వాత వీరిద్దరి కాంబోలో రాబోతున్న సినిమా కావటంతో సినిమాపై భారీ ఎక్స్‌పెక్టేషన్స్ ఉన్నాయి. ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర ఎల్‌ఎల్‌పి బ్యానర్‌పై ఎన్నో బ్లాక్ బస్టర్ చిత్రాలను అందించిన సీనియర్ నిర్మాత బి.వి.ఎస్.ఎన్.ప్రసాద్ దీన్ని నిర్మిస్తున్నారు. ఇటీవలె విడుదల చేసిన సినిమా ఫస్ట్ లుక్‌కి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ క్రమంలో దసరా సందర్భంగా మేకర్స్ ఈ మూవీ టీజర్‌ను విడుదల చేశారు. ఈ సినిమాలో నిఖిల్ రిషి అనే పాత్రలో కనిపించనున్నారని టీజర్ చూస్తుంటే తెలుస్తోంది. తనకు, హీరోయిన్ రుక్మిణి వసంత్‌కు మధ్య లవ్ ట్రాక్, వారి మధ్య కెమిస్ట్రీ చక్కగా ఉంది. అలాగే ఇద్దరి మధ్యలో తెలియని మరో సీక్రెట్ లవ్ స్టోరీ ఏదో ఉందనే క్యూరియాసిటీ కూడా కలుగుతోంది. అదే హీరోయిన్ దివ్యాంశ కౌశిక్. అసలు వీరి ముగ్గురు మధ్య లవ్ ట్రాక్ ఎలా ఉండబోతుందో తెలియాలంటే సినిమా రిలీజ్ వరకు ఆగాల్సిందే. అలాగే టీజర్‌లోని యాక్షన్ ఎలిమెంట్స్ ఆసక్తికరంగా ఆకట్టుకుంటున్నాయి. గూజ్ బమ్స్ తెప్పించే చేజింగ్ సన్నివేశాలు, కథలోని కీలక మలుపులు అప్పుడో ఇప్పుడో ఎప్పుడో ఒక యాక్షన్ ప్యాక్డ్ మూవీ అని రివీల్ చేస్తోంది. దీపావళి సందర్భంగా సినిమాను నవంబర్ 8న విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు. థ్రిల్లింగ్ ఎలిమెంట్స్, చక్కటి కామెడీ, రొమాన్స్ సహా అన్నీ అంశాలతో సినిమా రూపొందింది. కచ్చితంగా ప్రేక్షకులకు ఈ సినిమా మంచి సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌ను అందించనుంది. ఈసారి నిఖిల్, సుధీర్ వర్మ కాంబోలో హ్యాట్రిక్ బ్లాక్ బస్టర్ పక్కా అని తెలుస్తుంది.

## రోలర్‌కోస్టర్ రైడ్‌గా 'నరుడి బ్రతుకు నటన' ట్రైలర్



శివ కుమార్ రామచంద్రవరపు, నితిన్ ప్రసన్న ప్రధాన పాత్రల్లో నరుడి బ్రతుకు నటన అనే చిత్రం రాబోతోంది. ఇప్పటి వరకు వదిలిన కంటెంట్‌కు మంచి స్పందన వచ్చింది. శృతి జయన్, ఐశ్వర్య అనిల్ కుమార్, వైవా రాఘవ్ ఇతర ప్రముఖ తారాగణంతో రాబోతోన్న ఈ చిత్రానికి రిషికేశ్వర్ యోగి దర్శకత్వం వహించారు. టిజి విశ్వ ప్రసాద్, సుకుమార్ బోరెడ్డి, డాక్టర్ సింధు రెడ్డి ఈ సినిమాను నిర్మించగా.. వివేక్ కూచిభొట్ల సహ నిర్మాతగా వ్యవరించారు. సుధీర్ కుమార్ ప్రాజెక్ట్ హెడ్. ఈ సినిమా థియెట్రికల్ ట్రైలర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. మెగా డాటర్ నిహారిక కొణిదెల ఈ మూవీ ట్రైలర్ విడుదల చేసి.. యూనిట్ కి అల్ ది బెస్ట్ తెలిపారు. ఈ ట్రైలర్.. శివ కుమార్ నటుడు అవ్వాలని ఆడిషన్స్ ఇస్తూ ఫెయిల్ అయ్యే సీన్ తో ఓపెన్ అవుతోంది. అందరూ అతడ్ని నిరుత్సాహ పరుస్తూనే ఉంటారు. జీవితం అంటే ఏంటో తెలిస్తేనే.. నటన తెలుస్తుందని చెప్పడంతో.. ఓ తెలియని ఊరికి వెళ్తాడు. అలా కథ హైద్రాబాద్ నుంచి కేరళకు షిఫ్ట్ అవుతుంది. ట్రైలర్ లో చూపించిన కేరళ అందాలు, సినిమాలోని ఎమోషన్స్ ప్రధాన ఆకర్షణగా నిలిచేలా ఉన్నాయి. హాస్యం, ప్రేమ, ఎమోషన్ ఇలా అన్ని రకాల అంశాలను జోడించి ఈ చిత్రాన్ని తీశారని ట్రైలర్ చెబుతోంది.

## అందాల నభా దేవి సొగసు



సుధీర్ బాబు హీరోగా నటించిన 'నన్ను దోచుకుందువటే' సినిమాతో 2018లో తెలుగు ప్రేక్షకులను పలకరించిన ముద్దుగుమ్మ నభా నటేష్. మొదటి సినిమాతోనే అందంతో పాటు నటిగా మంచి మార్కులు సొంతం చేసుకుంది. చలాకీ అమ్మాయి, క్యూట్ పక్కిటి అమ్మాయి అనే ట్యాగ్ ను సొంతం చేసుకున్న నభా నటేష్ వరుసగా పలు తెలుగు సినిమాల్లో నటించింది. ఇస్మార్ట్ శంకర్ సినిమాలో ఈమె పోషించిన పాత్ర చాందిని పాత్రను ప్రేక్షకులు ఓన్ చేసుకుని భలే ఉందంటూ ప్రశంసలు కురిపించారు. ఆ సినిమా తర్వాత టాలీవుడ్‌లో బిజీ అవుతుందని అంతా అనుకున్నారు. కానీ కరోన మొత్తం మార్చేసింది. కరోనా కారణంగా ఒకటి రెండు ఆఫర్లు చేతి వరకు వచ్చి క్యాన్సల్ అయ్యాయి. అయినా పట్టు వదలకుండా వరుసగా సినిమాలు చేయడం కోసం ప్రయత్నాలు చేస్తూనే ఉంది. తాజాగా డార్లింగ్ అనే వెబ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన నభా నటేష్ మరోసారి తన నటనతో మెప్పించింది. అందులో విభిన్నమైన పాత్రను పోషించి నటనకు ఆస్కారం ఉండటంతో దుమ్ము రేపింది అంటూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు. ఇక ఈమె రెగ్యులర్ గా సోషల్ మీడియా ద్వారా అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేయడం మనం చూస్తూనే ఉంటాం. తాజాగా మరోసారి అందమైన ఫోటోలు షేర్ చేసింది. ఈసారి నభా నటేష్ షేర్ చేసిన ఫోటోలు ప్రత్యేకంగా నిలిచాయి. ఒక దేవ కన్య, దేవి రూపంలో అలంకరించుకుని, విభిన్నమైన చీర కట్టులో కనిపించడం ద్వారా నభా నటేష్ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ స్థాయిలో అందంగా ఉన్న నభా నటేష్ కి టాలీవుడ్ తో పాటు ఇతర భాషల్లోనూ ఆఫర్లు తగినంతగా రావడం లేదు అంటూ కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముందు ముందు అయినా నభా అందాల ఆరబోత ఫోటోలు కాకుండా సినిమాల్లో ఆమె అందం, నటన చూసే అవకాశం దక్కాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. తాజా ఫోటో షూట్ లో నభా నటేష్ నడుము అందం చూపిస్తూ, కేరళ సాంప్రదాయ వస్త్రాల్లో కనిపించడంతో పాటు, ముక్కుకు అందమైన ముక్కెర, లూజ్ హెయిర్ తో పూలు ధరించి నభా షేర్ చేసిన ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఈ స్థాయిలో అందంగా ఉన్న నభా నటేష్ ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.